# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

**A Literary Magazine from**
**The Telugu Fine Arts Society**

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www. tfasnj.org    http://www.TeluguJyothi.com    May - June 2014




# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

## General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center,
Plainsboro Road
**Plainsboro, NJ 08536**
609-275-9688

Hopewell Crossing
800 K Denow Road
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**
609-303-0571

# PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

**OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM**
**LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH**
**AGE GROUPS : 8 YEARS & ABOVE**

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**

(A tax exempt and not for profit corporation)

*54 Erie Ave, Rockaway, NJ 07866*

# తెలుగు జ్యోతి

సంపుటి: 31 సంచిక: 3

మే – జూన్ 2014



**Board of Trustees**
**April 2014 – March 2016**

**President**
***Srini Gandi***
*208 Margaret Ct, South Plainfield, NJ 07080*
*(732) 221-8017*
*president@tfas.net*

**Vice-President**
***Guru Alampalli***
*23 Harold Ave*
*Edison, NJ08820*
*(732) 277-8870*
*vicepresident@tfas.net*

**Secretary**
***Uma Makam***
*13 Alexis Lane,*
*Edison, NJ 08820*
*(732) 983-1936*
*secretary@tfas.net*

**Treasurer**
***Vasant Naidu Tanna***
*287 Pinelli Drive*
*Piscataway, NJ 08854*
*(732) 319-8155*
*treasurer@tfas.net*

**Annual Events**
***Sreedevi Jagarlamudi***
*(732) 470-7055*
*events@tfas.net*

**Youth Services**
***Bindu Madiraju***
*(732) 609-1836*
*youth@tfas.net*

**Membership Services**
***Vamsi Koppuravuri***
*1 Newburgh Drive,*
*Edison, NJ - 08820*
*(732) 429-4421*
*membership@tfas.net*

**IT Services**
***Madhu Rachakulla***
*(913) 220-9172*
*info@tfas.net*

**Community Affairs**
***Madhu Anna***
*(201)674-5477*
*community@tfas.net*

**Advisors**
***Dr. Ramakrishna Seethala***
***Dr.Suneetha Kanumuri***
**Mr. Rohinikumar Vemula**

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Diwakar Peri**, *Phone (732) 329-3464*
*Mail articles to: 29 Yorktown Road, Monmouth Jn. NJ 08852 or diwakar.peri@gmail.com*

**Associate Editors: Anantha Sudhaker Uppala** *Production Support*; **Radha Kasinadhuni** *- Essays & Community News;* **Syamaladevi Dasika** *- Stories;* **Dr. Vaidehi Sasidhar** – *Poems.*
**Madhu Anna** *and* **Guru Alampalli** *representing TFAS Board of Trustees.*


## మా మాట

"*ఆరంభించి పరిత్యజింతురు విఘ్నాయత్తులై మధ్యముల్*" అంటూ భర్తృహరి ఏవో ఆటంకాలొచ్చి చేస్తున్న పనిని మధ్యలో వదిలేసేవాళ్ళని గురించి చెపుతూనే, "*ధీరుల్ విఘ్న నిహన్యమానులగుచు ధృత్యున్నతోత్సాహులై ప్రారభ్యార్థములు జ్జగింపరు సుమీ ప్రజ్ఞా నిధుల్*" అని ఉత్తముల్ని ప్రశంస చేస్తాడు. మార్చి 30 తారీకున మన తెలుగు కళా సమితి కొత్త కార్యవర్గం కొలువుతీరింది. ప్రారంభంలోనే అన్ని తెలుగు సంఘాల్నీ ఒక వేదికమీదకు తెచ్చి, అందరి సంఘీభావానికీ ప్రోది చేసిన మన కొత్త కార్యవర్గం ఎంతయినా అభినందనీయులు. వీరి మార్గదర్శనంలో తెలుగు కళా సమితి కొత్త పుంతలు తొక్కుతుందని మనం ఆశించవచ్చు. అయితే ఇలాంటి సామాజిక కార్యక్రమాలు కొద్దిమందితో జరిగేపనికాదు. తెలుగు కళా సమితి కార్యవర్గానికి మనందరి సమిష్టి సహకారం అవసరం. తెలుగు కళా సమితి వెబ్ సైట్ ని అందంగా తీర్చిదిద్ది, తెలుగు జ్యోతిని ఇంటర్నెట్లో సులువుగా అందుబాటులోనికి తెచ్చిన టెక్నాలజీ చైర్-పర్సన్ మధు రాచకొల్లు గారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఆగస్టు 3 వ తారీఖున తెలుగు కళా సమితి వేసవి వనభోజనాలు జరపాలని మనకార్యవర్గం నిర్ణయించింది. వివరాలు 6 పేజీలో చూడండి. దీనికి మీరందరూ వచ్చి చక్కటి తెలుగువంటలతో బాటు సాటి తెలుగువాళ్ళతో కులాసా కబుర్లు, ఆటపాటలతో ఆనందించండి. వేసవి వచ్చింది కాబట్టి ఇంక స్కూళ్ళకి సెలవలు, ఇండియా ప్రయాణాలు, ఇండియా నుంచి వచ్చే బంధువుల హడావుడి ప్రారంభమవుతుంది. ఇప్పుడే జాతీయస్థాయిలో తెలుగు సంస్థల వార్షికోత్సవాల సందడి కూడా. మీ వేసవి అనుభవాల్ని తక్కిన తెలుగు మిత్రులతో తెలుగు జ్యోతి ద్వారా పంచుకోండి. ఈ సంచికలో మన కార్య వర్గసభ్యులు,కమ్యునిటీ వ్యవహారాల చైర్-పర్సన్ మధు అన్నా గారి ప్రథమ రచన ప్రచురిస్తున్నాం. మీరందరూ దీన్ని స్పూర్తిగా తీసుకుని , మీ కలాల్ని కదిలించండి. గత సంచిక లో తమ కుమారుడి పెంపకంలో అనుభవాల్ని పంచుకున్న రాధ గారు ఈ సంచికలో, ఆఅనుభవాల్ని, పరిజ్ఞానాన్ని ఇండియాలో ఇదే పరిస్థితుల్లో వున్న పిల్లల ప్రయోజనాలకి ఎలా ఉపయోగిస్తున్నారో, ఈ క్రతువులో మీరూ ఎలా పలుపంచుకోవచ్చో సూచించిన రచన నేను నడిచిన దారి రెండో భాగం. చీరలు వాటి వన్నె చిన్నెల సరదా రచన భారతి గారి క్రొత్త చీర-పాత చీర. మన గర్వించదగ్గ మహాకవి శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు. అయన రచించిన ఉరి కథలో తనకు నచ్చిన అంశాల గురించి వైదేహి గారి రచన ఉరి –కథ నచ్చిన కారణం. ఈ కథ పూర్తి పాఠం తెలుగు జ్యోతి ఆన్-లైన్ లో చదవండి. ఇంగ్లీషు పదాలకి చిత్రవిచిత్రమయిన అనువాదాలు చేసే పండితమన్యుల పై చురక వై. వి.రమణ గారి వ్యంగ్య రచన తెలుగు ఉన్మాదం. ఇది మనలో కొందరికి చుర్రున తగిలే అవకాశంవుంది. మీ అభిప్రాయాలూ తెలియ చేస్తారని ఆశిస్తూ


భవదీయుడు - దివాకర్ పేరి

## విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| TFAS President's Message | 5 |
| తె.క.స. వేసవి పిక్నిక్ ఆహ్వానం | 6 |
| లలితగీత వికాసం డా. వడ్డేపల్లి కృష్ణ | 7 |
| క్రొత్త చీర...పాత చీర భావరాజు భారతి | 18 |
| నాకు నచ్చిన భాగవత పద్యాలు మధు అన్నా | 21 |
| నేను నడిచిన దారి -2 శ్రీమతి కాశీనాధుని రాధ | 27 |
| ఉరి -కథ నచ్చిన కారణం డా. వైదేహీ శశిధర్ | 33 |
| కొత్త చదువులు రాధ కాశీనాధుని | 35 |
| అమ్మాయి మనోహర భోగా | 35 |
| వసంతం జయ రాయపూడి | 35 |
| తెలుగు ఉన్మాదం డా. వై. వి. రమణ | 38 |


కవర్ పేజీ: "**కృష్ణం వందే జగద్గురుం**"


*The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.*



Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

**www.gastromedhealthcare.com**

**Gastromed@aol.com**

286 East Main Street, Somerville, NJ
(908) 231-1999

515 Church Street, Bound Brook, NJ
(732) 356-0420

203 Towne Center Dr., Hillsborough, NJ
(908) 359-1639

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
(732) 339-8810



Dear Friends and TFAS Members, తెలుగు కళా సమితి సభ్యులందరికీ నమస్కారములు.

Hope everyone is enjoying nice weather after a long brutal winter this year. As you know, new TFAS executive committee took over during our April -2014 Ugaadi celebrations. New committee is very excited and working hard to serve you for the next two years and bring variety of programs to our Telugu Community in New Jersey. Please continue to share your ideas and provide feedback on all the events that we conduct at feedback@tfas.net. We have an Annual Summer Picnic coming up on August 3rd at Donaldson Park and also planning on couple of community events, musical workshops and Literature events during the summer of 2014.

It has been 30 years since TFAS was born. This year, new executive committee is planning on 30th Anniversary celebrations around October-2014. Please share your ideas for the event. Exact details of the event will be communicated to you during the next few weeks.

Our membership committee and IT committee is working hard to maintain your latest contact details so that you are informed of our events in a timely manner. If you are a member and not receiving any e-mails or postal mails, please send us an email with your latest contact information. You may send your updated membership details to membership@tfas.net. TFAS members receive hard copy of bi-monthly Telugu Jyothi magazine. If you would like to receive a soft copy of Telugu Jyothi in pdf format instead of a hard copy please let us know. This will help us reduce the costs and help environmentally as well.

Enjoy nice summer and hope to see you all at our Summer Picnic on August 3rd. On behalf of entire TFAS executive committee, I thank you for your continued support to TFAS!

Sincerely,

Srini Gandi – President TFAS (president@tfas.net)

## Telugu Fine Arts Society – Board Of Trustees (2014–16)



**IT Services Chairperson** Madhu Rachakulla | **Cultural Events Chairperson** Sreedevi Jagarlamudi | **Community Affairs Chairperson** Madhu Anna | **Secretary** Uma Makam | **President** Srini Gandi | **Youth Services Chairperson** Bindu Madiraju

**Vice-President** Guru Alampalli | **Membership Chairperson** Vamsi Koppuravuri | **Treasurer** Vasanth Naidu Tanna

శ్రీ గండి శ్రీనివాస్ అధ్యక్షతన తెలుగు కళాసమితి నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది. మార్చి 30, 2014 న "కోరియాండర్" రెస్టారెంట్ , ఎడిసన్ లో జరిగిన కార్యక్రమంలో శ్రీ గండి శ్రీనివాస్ తన కార్యవర్గాన్ని పరిచయం చేసారు. ఈ కార్యక్రమాని కి తెలుగు జ్యోతి సంపాదకబృందంతో సహా పెక్కు తెలుగు సంఘాల ప్రతినిధులు హాజరయి తెలుగు కళా సమితికి సంఘీభావాన్ని వ్యక్తం చేసారు. నూతన కార్యవర్గానికి తెలుగు జ్యోతి శుభాకాంక్షలు.

తెలుగు కళా సమితి


# Telugu Fine Arts Society

Cordially invites to



# Annual Summer Picnic

# వేసవి వన భోజనాలు



**On August 3rd, 2014 (Sunday)**

From 11 AM onwards

Location

**Donaldson Park, 2nd Avenue**
**Highland Park, NJ 08904**





**Admission**

**Free for members**

**$5 for non-members**



***Games and Entertainment for entire family***




***Delicious Andhra Food***

***Food, Clothing & Toys Drive by TFAS Youth***



## Surprise Raffle

For more details visit http://www.tfas.net or contact

Srini Gandi - 732 221 8017

| | | | |
|---|---|---|---|
| Uma Makam | 732 983 1936 | Guru Alampalli | 732 277 8870 |
| Vasant Tanna | 732 319 8155 | Sreedevi Jagarlamudi | 732 470 7055 |
| Bindu Madiraju | 732 609 1836 | Madhu Anna | 210 674 5447 |
| Madhu Rachakulla | 913 220 9172 | Vamsi Koppuravari | 732 429 4421 |

## లలితగీత వికాసం

డా. వడ్డేపల్లి కృష్ణ

ఎంతటి మహానది యైనా ప్రారంభ దశలో పాయగా ఉద్భవించినట్లే తెలుగు గేయ సాహిత్యంలో గురజాడ 'దేశభక్తి' గేయం ప్రభవించి నట్లు 'అవతరణ'గా అర్థమవుతోంది. ఆ తరవాత బసవరాజు, కృష్ణ శాస్త్రి, బాపిరాజు, నండూరి, అబ్బూరి మొదలైన కవులగీతాలతో క్రమక్రమంగా విస్తరిల్లి, వికాసం చెందినట్లుగా రూఢీఅవుతుంది. దేవులపల్లి, బసవరాజులకు సమకాలికులైన వారి రచనల్ని ముం దుగా ప్రస్తావించి–పరిశీలించి చూద్దాం. లలితగీత సంపూర్ణ వికాసం ఎలా ఏర్పడిందో గమనిద్దాం.

**అబ్బూరి (1896):** 1935లో ముద్దుకృష్ణ సంకలనంచేసిన 'వైతాళి కులు' లో అచ్చయిన అబ్బూరి గీతాన్ని అవలోకిద్దాం.

*ఓ విశాలావనీ ! ...*
*శోభాతి పావనీ! ...*
*ఆరంభ పుణ్య క్షణముల నీశుడు విరిసిన నాటి*
*నీ యాది సౌభాగ్య మెటు వేల్గెనో ? భవదీయ శాటి*
*ఆకుపచ్చని యాకులో*
*పండు వెల్తురు రేకులలో*
*నిన్ను ప్రశ్నింపగా జాలి నీ నాటి ప్రొద్దుటి పూట*
*గంభీర/మై ప్రవ /హించె/నీ /దు సౌం/దర్యంపు పాట*
*ఓ విశాలావనీ ||*

అంటూ 'పృథ్వీ ప్రశంస ' చేసిన ఆ అబ్బూరి రచనను చూడగానే గేయంగా భ్రమపడే వీలున్నది. కాని ఇది గేయం కాదు. చిన్న పంక్తులను మాత్రం పల్లవితో సహా గేయంగా మలచి పొడవు పంక్తు లన్నీ '**మధ్యాక్కర**' ఛందంలో అందంగా నడిపించారు. ఒక పాదం లో వరుసగా 2 ఇంద్రగణాలు, సూర్యగణం మళ్లీ 2 ఇంద్రగణాలు, సూర్యగణం కలిగి ఉండి వ గణం లోని మొదటి అక్షరానికి 4 వ గణంలోని మొదటి అక్షరానికి యతి చెల్లుట, 'మధ్యాక్కర' పద్య ప్రధానలక్షణం. ఆ లక్షణాలన్నిటితోనే గేయ – మధ్యాక్కర ప్రథమం గా పై రచనచేసి, అబ్బూరి అబ్బురమైన చమత్కారాన్ని చూపించా రు. కాని లలితగీతానికి అవసరమైన అచ్చమైన గేయాన్ని అందిం చలేక పోయారు.

**విశ్వనాథ (1893) :** ఇక 'కవిసామ్రాట్' గా ఖ్యాతి గాంచిన బహు ముఖ ప్రజ్ఞాశాలి విశ్వనాథ సత్యనారాయణ గారు రచించిన 'కిన్నెర సాని పాటలు' పరిశీలిద్దాం!

*ఓహో కిన్నె రసానీ! ఓహో కిన్నె రసానీ !*
*ఊహ మాత్రము లోపల నేల నిలువవేల జవరాలా !...*
*పరుగెత్తెడు నీవేణి*
*బంధము పూనితి చేతను*
*కరమున వేణికి బదులుగ*
*కాల్వగట్టె నీటి పొరలు*
*నాయి దేహమదేమో*
*రాయి వోలె నగుచున్న ది! ||ఓహో ||*

అంటూ అల్లుకున్న (25) చరణాలు గల ఈ గేయమంతా (12) మాత్రల పాదాలతో 'త్రిశ్ర-చతురస్ర గతుల్లో సాగిపోయింది. పల్లవి తో పాటగా అనిపించినా 'కిన్నెరసాని' పాటలు గేయ కథా కావ్యమే తప్ప లలితగీతం కాదు. ఇందులో కిన్నెర ఒక తెలుగింటి ఆడ పడుచు. అత్తపోరు భరించలేక అడవి దారి పట్టిన తన ఇల్లాలిని భర్త వారించే ప్రయత్నంచేయగా, అతని కౌగిట్లోనే కరిగి నీరై కిన్నె రసాని వాగై ప్రవహించగా, భర్త రాయిలా మారి పోయాడన్నది కథాంశం. వసుచరిత్ర' లోని శుక్తిమతీ – కోలాహలుల స్ఫూర్తితో విశ్వనాథ వారు ఈ తెలుగు 'కిన్నెర'ను మీటినట్లు తెలుస్తోంది. 'వైతాళికులు' సంపుటిలో వీరు రచించిన 'చిన్ని మబ్బులు' అనే ఒక గేయం తప్ప మరే గేయాలూ కనిపించవు.

**కవికొండల (1892) :** ప్రకృతి (కొండల) కవిగా ప్రసిద్ధి కెక్కిన రచ యిత కవికొండల వెంకటరావు. వీరు రచించిన 'కూలియన్నల కుతుకము' అనే గేయంలో –

*మొగములను ముచ్చెమట లోడ్చుచు*
*మూపులను పెను మోకులీడ్చుచు*
*మడమలెత్తుక మన్ను లేపుచు*
*గుండ్ల పేరు కులుకుపాటేమో!... ఏమో!*
*పాలిండ్ల పగడపు గుండ్ల పేరేమో!...*




# LAW OFFICES OF JANETHA R. KANCHARLA

## SERVICES AVAILABLE

- Business Immigration
- Family Based Immigration
- Consular Processing
- Immigrant Visas
- Non-Immigrant Visas
- Naturalization

## IMMIGRATION SOLUTIONS THAT WORK FOR YOU.

The Law Offices of Janetha R. Kancharla is located in Herndon Virginia / Washington DC. Firm handles a variety of immigration matters, including employment and family based cases, as well as the areas of adjustment of status and naturalization.

The mission of the Law Offices of Janetha R. Kancharla is to continue to provide our clients with the highest level of personal and professional service for their Immigration needs. Please contact us to discuss any specific situation to see how we may be able to assist in reaching a resolution.

AILA



13800 COPPERMINE RD, SUITE # 177, HERNDON, VA 20171
PHONE: (703) 880-6409

EMAIL: JANETHA@JANETHALAW.COM

WWW.JANETHALAW.COM

అంటూ సాగిపోయే ఈ గీతంలో చివరి రెండు పంక్తులు 'కోరస్' లా పాడుకునే వీలు కలిగించారు. బరువైన తాళ్లు లాగుతుంటే – కవి కొండల పడుచు కూలీల పాలిండ్లపై గుండ్లపేరు కులికిందనే శృంగార భావనను హృద్యంగా పలికించారు. కాని 'శివరాత్రి ప్రభ' గేయంలో

*కాలకంఠుని నాగ సర్పము*
*కుబుసమూడ్చి పడగబుస్సంది*
*రెండు నాల్కలు – గండు మీసాలట్లు చూసింది!*
*...*
*నొసట కొసరిన మూడోకన్ను*
*నివురు బారిన కొలిమి దెగడి*
*నెగడి ద్రిప్పింది, పొగలు గప్పింది*

అంటూ అక్కడక్కడ వచనకవితాధోరణి వింతవిరుపులను ప్రదర్శిస్తూ శ్రీశ్రీ 'బాటసారి' గేయానికి సరికొత్త రాచబాట వేశారు. కవి కొండల వెంకటరావు గేయాలు" పరిశీలిస్తే

*నదినిండ నీరున్న దే – నావపై పిల్లున్న దే*
*పిల్లాకు ఒళ్లున్న దే – వొళ్ళెల్ల వయసున్న దే*
*చిన్న దే పూదేనెరా ! కపటాకులా ఈ నేరా!*

'నావపై పిల్ల ' అనే గేయం,

*ప్రియుడు: తురాయి పువ్వు తురిమితి కొప్పులో*
*సరాగమాడిన సరసుండెవడే?*
*ప్రేయసి: తురాయి పువ్వు త్రోవలో దొరికెను*
*సరాగమాడెను చల్లని గాలి!*

అంటూ ప్రశ్నోత్తరాలుగా సాగిపోయే 'కోకిల మొగుడు' అనే జానపద ధోరణి గేయం మన మనసుల్ని మధురోహల్లో తేలుస్తుంది. వీరి రచనల్లో గ్రామ్యం–గ్రాంధికం పడుగు పేకల్లా అల్లుకు పోతాయి. కాని శ్రీశ్రీ వీరి గురించి రాస్తూ, "కవి కొండలకు తోచిందంతా రాయడం – రాసిందంతా అచ్చు వేయడం అలవాటుంది కాబట్టి అతనికో ఎడిటర్ అత్యవసరం" - అంటూ సూచించారు.

**నండూరి (1895) :** ఎంకి పాటల సృష్టికర్త నండూరి సుబ్బారావుగారు భావంలోనే గాక భాషలోనూ నవ్యతను సాధించారు. జానపద ధోరణిలోనే పల్లె పదాలను పదిలంగా పొందు పరిచారు.

*గుండె గొంతుకలోన కొట్లాడుతాదీ*
*కూకుండ నీదురా కూసింత సేపు*
*నాకాసి సూస్తాది నవ్వు నవ్విస్తాది*
*యెల్లి మాటాడిస్తే యిసిరి కొడతాదీ!*
*.........................................*
*పచ్చనీ సేలోకి పండు యెన్నెల్లోన*
*నీలిసీరా గట్టి నీటుగొస్తా వుంటె*
*వొయ్యార మొలికించు నా యెంకీ!*
*వొనలచ్చి మనిపించు నాయెంకీ!*

అంటూ నండూరి తన యెంకిని వనలక్ష్మిలా అభివర్ణించారు. మరో చోట

*యెంకి వొంటి పిల్ల లేదోయి లేదోయి !*
*యెంకి నా వొంకింక రాదోయి రాదోయి!*
*మెళ్ళో పూసల పేరు – తల్లో పూవుల పేరు*
*కళ్ళెత్తితే సాలు – కనకాభిషేకాలు*

ఆ యెంకి కళ్ళెత్తి చూస్తే చాలు, తనకవి కనకాభిషేకాలు అవుతాయి అని ఉప్పొంగి పోతారు. మొత్తానికి ఎంకిని ప్రణయముగ్ధగా ఒక్కో చోట విరహదగ్ధగా నండూరి ఎన్నో ఎంకి పాటలను రాసినా, క్రమపరిశీలన చేస్తే ఇది ఓ అంతఃసూత్ర కథా వస్తువుగా ప్రణయ కావ్యంగానే తోస్తుంది. అంతే కాకుండా 'ఎంకి పాటలు' జానపదాల ఊటలుగా అనిపిస్తాయే తప్ప 'లలిత గీతాల' పాటలుగాతోచవు.

**తల్లాప్రగడ విశ్వసుందరమ్మ (1899) :** మనకున్న ఆధునికాంధ్ర కవయిత్రుల్లో అగ్రస్థానం లోనే కాకుండా ప్రథమ కవయిత్రిగా లెక్కించ దగిన రచయిత్రి, శ్రీమతి తల్లాప్రగడ విశ్వసుందరమ్మ. ఈమె బ్రహ్మసమాజపు సంఘ సంస్కరణాభిలాషి. ప్రముఖ కవి మల్లవరపు విశ్వేశ్వరరావు అక్కయ్యగా, స్వాతంత్రోద్యమంలో పాల్గొని కారాగారవాసమనుభవించిన దేశభక్తురాలు. ఈమె రచించిన 'కవితా కదంబం'లో అనేక లలిత గీతాలు సలక్షణంగా సాక్షాత్కరిస్తాయి. '***స్వదేశీవస్త్రము***' అనే గేయంలో –

*స్వదేశవస్త్రము జక్కగ గట్టగ*
*విదేశీ మోహమువీడెగదా!*
*సేలపుటంచుల నీలపు చీరలు*
*చెలువంబెంతో పెంచెగదా!*

అంటూ స్వదేశ వస్త్రాల వాడకం విలువల్ని చాటి చెప్పారు. అలాగే 'మేలుకొలుపు' గేయంలో

**Roopa Nampally**

**Weichert Sales Associate**



Your Local Neighborhood Specialist
Weichert Realtors
431 Route 18 East Brunswick, NJ 08816
732-547-7800 (Office)
732-397-9185 (Cell)
Website: www.roopanampally.net
E-Mail: nroopa@comcast.net
Fluent in Telugu and Hindi

# *Internal Medicine Group*

**Board Certified**

Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**Office Hours:**
Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277

*మేలుకొనుమో భారతీయుడ*

*మేలుకొనుమో దేశభక్తుడ*

*మేలుకొని నీ తల్లి దేశపు*

*ముక్తి గనవయ్యా!*

అంటూ గురజాడ 'ముత్యాలసరం' ఛందంలో మొట్టమొదటి అజ్ఞాత కర్తృత్వపు 'మేలుకొలుపు' గేయానికి అనుసృజనగా అగుపిస్తుంది. ఇలా అనేక ప్రముఖ రచయితల, రచయిత్రుల గేయాలు సంపూర్ణ లలిత గీతాలుగా అవతరించలేక పోయాయి. కాని బసవ రాజు అప్పారావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి గార్ల గీతాలు ఆ లోటును తీర్చగలిగాయి. ఇక వారి గీతాలను క్షుణ్ణంగా పరిశీలిద్దాం. ముందుగా దేవుల పల్లికి కాస్త ముందుండి కలం పట్టిన బసవరాజు అప్పారావు గీతాలను గమనిద్దాం.

**బసవరాజు అప్పారావు (1894) :** 'ఆంధ్రపత్రిక' 'భారతి' సంపాదకవర్గంలో చేరి మద్రాసులో పని చేయడంవల్ల, బసవరాజు గారు 'మాంబళం'లో ఉండేవారు. మహాకవులైన రాయప్రోలు, దేవులపల్లి, బాపిరాజు, నండూరి, అబ్బూరి లాంటి వారికేందరికో 'మజిలీ'గా మంచి కవిత్వపు 'బిజిలీ'గా మారిపోయింది. బసవరాజు గీతాలు ఎక్కువగా ఆత్మాశ్రయ భావ గీతాలుగా అగుపిస్తాయి.

ఉదాహరణకు –

*కోయిలా కోయిలా కూయబోకే != 5 + 5 + 5 + 2 = 17*

*గుండెలూ బద్దలూ చేయబోకే!* "

*తీయని రాగాలు తీయబోకే* "

*తీపితో నా మనసు కోయబోకే* "

*'చిట్టి' నీ జ్ఞాపకం చేయబోకే* "

*చింతలో ప్రాణాలు తీయబోకే* "

అని తన పాప 'మంగళప్రద' చిన్ననాటనే కన్ను మూయగా చింతిస్తూ రచించిన గేయాన్ని చూపించ వచ్చు. అలాగే కొన్నాళ్ళకు కొడుకు పుట్టి అతడూ చనిపోగానే -

*వేదాద్రి శిఖరాన వెలుగుతున్న జ్యోతి*

*మినుకుమని కాసేపు కునికి పోయింది*

*కాపురమ్మొచ్చినా కన్ని పాపాయి*

*ఇల్లు ఖాళీ చేసి వెళ్లి పోయాడు !*

అంటూ ఖండగతిలో అఖండ పరితాపంగా అల్లిన గేయాన్ని గమనించ వచ్చు. ఈ లోకమనే కిరాయి ఇల్లును తన పాపాయి ఖాళీ చేసి వెళ్లిపోయాడన్న భావాన్ని నాటికి నవ్యంగా–దివ్యంగా బసవరాజు మాత్రమే చెప్పగలిగాడని కృష్ణశాస్త్రి వ్యాఖ్యానించారు. రాయప్రోలు, 'తృణ కంకణం' రచించే నాటికి బసవరాజు 'సెలయేటి గానం' వావిళ్ళ ప్రచురణలో వెలువడింది. బసవరాజు గేయాలకు ప్రత్యేక వివరణ అక్కర్లేదు. అవి సూటిగా విల్లుని విడిచిన బాణంలా వెళ్లి పాఠకుల గుండెల్లో నాటుకుంటాయి. ఉదాహరణకు,

*నల్లవాడే! గొల్ల పిల్లవాడే ! చెలియ*

*కల్ల కాదే! వాని వల్లో చిక్కితినే!...*

*వచ్చినాడే ! తోట చొచ్చినాడే! సకియ*

అనే గేయాన్ని'నల్ల వాడే ! గొల్ల పిల్లవాడే!' అంటూ 7 మాత్రల శబ్దాల్ని 3మాత్రల (గొల్ల) విరామంతో ప్రయోగించి, ఎడనెడ అనుప్రాసతో రచించినట్లు తేలికగానే అర్థమవుతుంది. గూడవల్లి రామబ్రహ్మంగారు నిర్మించిన 'మాలపిల్ల' (1938) చిత్రంలో ఈ గీతాన్ని వెండితెర కెక్కించారు. ఆ తరువాత విడుదలైన 'దసరా బుల్లోడు' (1971) చిత్రానికి ఆత్రేయ ఇదేధోరణిలో 'నల్లవాడే! అమ్మమ్మో అల్లరి పిల్లవాడే!' అన్న పాటను రచించడం గమనార్హం. బసవరాజు అప్పారావు గీతాలు జానపద బాణీల్లో కూడ జాలువారుతాయి. ఉదాహరణకు –

*గుత్తొంకాయ కూరోయ్ బావా!*

*కోరి వండినానోయ్ బావా!*



Edison/Plainsboro, NJ

**Learn car Driving**
**By Certified & Professional Instructor**
**☎ CALL (732) 429-2323 teachmedriving@gmail.com**
**Free Pickup and Drop off**

WE COULDN'T BE MORE EXCITED ABOUT THIS MESSAGE

**Yes**, WE ARE GROWING

**Yes**, WE ARE HIRING

Even in this economy

To Find Out How You Can Bring Your Career to LIFE Contact me Today



**Thevan Theivakumar**, CLF®

Sr. PARTNER, New Jersey Sales Office

**(732) 744-3763**

ntheivakuma@ft.newyorklife.com

www.ThevanTheivakumar.com

WE STAND STRONG

JOIN OUR TEAM

NEW YORK LIFE

EOE.M/F/D/V

The Company You Keep®

New York Life Insurance Company 399 Thornall Street, 7th Floor Edison, NJ 08837

*కూరలోపల నా వలపంతా*

*కూరి పెట్టినానోయ్ బావా !*

*పాయసమ్ము లో నా ప్రేమనెడు*

*పాలు పోసినానోయ్ బావా!*

*బాగని మెచ్చాలోయ్ బావా !*

*వెన్నె లలో నా కన్నె వలపనే*

*వెన్న కలిపినానోయ్ బావా !*

*వేగముగా రావోయ్ బావా !*

అనే గీతాన్ని చూపవచ్చు. ఒక మరదలు పిల్ల పాయసంలో 'ప్రేమ' అనే పాలు పోయడం, వెన్నెలలో కన్నె వలపనే వెన్న కలిపి పిలువడం, బావ బాహుబంధాల్లో ఒదిగి పోవాలనుకునే తపన బసవ రాజుగారు మనోహరంగా రచించినందు వల్లనే, ఆ రోజుల్లోనే ఈ పాట గ్రామఫోను రికార్డు ద్వారా బందా కనకలింగేశ్వరరావు గాత్రంలో మారు మ్రోగింది. ఇలా భావ ప్రధాన మైన లలిత గీతాలు సినీ గీతాలుగా రాణించిన కవులలో కూడా బసవరాజే ఆద్యులుగా అగుపిస్తారు.(1938). ఆ తర్వాత శ్రీశ్రీ 'కాలచక్రం' (1940) చిత్రం లో 'మరో ప్రపంచ' గీతం మరియు దేవులపల్లి 'మల్లీశ్వరి' (1951) చిత్ర గీతాలు, తరువాతి కవుల్లో డా|| సి. నారాయణ రెడ్డి అమరశిల్పి జక్కన్న(1964) లోని 'ఈ నల్లని రాలలో', లక్షాధికారి (1962) చిత్రంలో 'చేనులో ఏముంది?' గీతాలు కనిపిస్తాయి.

***దేవులపల్లి కృష్ణశాస్త్రి (1897):*** తెలుగు సాహితీగేయనందనం లో పారిజాతంలా వికసించి భావకవితా పరిమళాలను నలుదెసలా వెదజల్లిన మృదుపదాల మేస్త్రి శ్రీదేవులపల్లి కృష్ణశాస్త్రి. పీఠికాపురి సంస్థాన ఆస్థాన కవి పండిత కుటుంబంలో జన్మించి, చిన్ననాటనే తల్లిని, యవ్వన దశలో ఇల్లాలిని పోగొట్టుకొని తన బాధను 'చలం' గారన్నట్లు ప్రపంచం బాధగా పంచిన భావకవి. 1920 లో బళ్ళారి కి వెళ్తూ, రైలు ప్రయాణంలో నల్లమల్ల అడవుల అందాలను ఆస్వాదిస్తూ, అల్లిన్న గీతం సంపూర్ణ వికసిత లలిత గీతంగా నిలిచి పోయిందిలా –

*ఆకులో ఆకునై – పూవులో పూవునై*

*కొమ్మ లో కొమ్మనై – నునులేత రెమ్మనై*

*ఈ అడవి దాగిపోనా? ..... ఎట్లయిన*

*ఇచటనే ఆగిపోనా?.........*

*గలగలని వీచు చిరుగాలిలో కెరటమై*

*జలజలని పారు సెలయేటిలో తేటనై*

*ఈ యడవి దాగిపోనా? ఎట్లయినా*

*ఇచటనే ఆగిపోనా? ....*

అంటూ సాగిపోయిన, ప్రకృతి పారవశ్యంతో ఊగిపోయిన అనేక సార్లు 'ఆకాశవాణి' లో మోగిపోయిన ఈ లలిత గీతం ఆ తర్వాత 'మేఘసందేశం' చిత్రంలో (1986) ద్వారా సుశీల గాత్రంలో అంద రికి సుపరిచిత మైన, ఐదేసి మాత్రల పదాలతో ఖండగతి లో సాగిన ఈ గీతం "లలిత గీత" లక్ష్మికి పట్టిన కమనీయ కర్పూర నీరాజనమనిపిస్తుంది. ఇది కృష్ణశాస్త్రి తొలికృతి "కృష్ణ పక్షం" కావ్యానికి నాందిగా కనిపిస్తుంది. ఆ తరవాత బ్రహ్మసమాజ ప్రభావంతో అల్లిన

*జయము జ్ఞానప్రభాకరా!*

*జయము శాంతి సుధాకరా!*

*జయము మోహ తమోహరా!*

*జయజయ కరుణాకరా!*

అనే గీతం 'బ్రహ్మసమాజ ' ఉపాసనలో 'మంగళహారతి'గా మారు మోగడం విశేషం! 'ఏకేశ్వరోపాసనం–విగ్రహారాధనా నిరసనం, బాల్యవివాహ ఖండనం, వితంతు వివాహ కరణం, వ్యక్తి స్వేచ్ఛాభిలాషణం' అనేవి బ్రహ్మ సమాజ ప్రధాన సూత్రాలు! వారి ప్రభువు జ్ఞాన ప్రభాకరుడు, శాంతి సుధాకరుడు, మోహాంధకారాన్ని అణచే కరుణాసముద్రుడు. అతడే కనిపించే ఏకైకదైవం సూర్యుడు, అన్నది వారి అభిమతం. విగ్రహారాధనను ఖండిస్తూ –

*ప్రతికోవెలకూ పరుగిడకు!*

*ప్రతి బొమ్మ కు కైమోడ్చ కు!*

*...............................*

*తీరని దాహము దేనికై వే*


*సారని మోహము దేనిపై?*

*క్షీరజలధి నీలోనే నిండగ*

*ఆరని దీపము లో లో వుండగ ||ప్రతి||*

అంటూ బ్రహ్మ సమాజ ప్రభోధం గావిస్తూ అల్లిన గీతం, అభ్యుదయ గీతంగానూ అనిపిస్తుంది. కృష్ణశాస్త్రిని 'అక్షరశిల్పి' అనడానికి వీలుగా

*ముందు తెలిసెనా ప్రభు! ఈ*


Make
every
moment
precious.
SONA
JEWELERS
GIA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www. sonajewelers.com

*మందిర మిటులుంచేనా?..*

*మంద మతిని నీవు వచ్చు*

*మధురక్షణ మేదో కాస్త ..    ||ముందు ||*

*అందముగా నీకనులకు*

*విందులుగా వాకిటనే*

అంటూ సాగిపోయే గీతాన్ని చూడవచ్చు.  తన ప్రభువు వస్తున్నాడని ముందే తెలిస్తే భక్తురాలు ముంగిలిని ఎలా తీర్చిదిద్దగలదో వివరిస్తున్న ఈ గీతాన్ని బాపు 'సంపూర్ణ రామాయణం' లో శబరిపరంగా, దాసరి 'మేఘసందేశం' లో పలికించి వెండితెర కెక్కించారు హృద్యంగా.  అలాగే 'డా|| ఆనంద్' చిత్రంలో కృష్ణ శాస్త్రి గారి

*కార్తీక రాత్రుళ్ళూ – ఆ!*

*కరిమబ్బుంటుందా ? ఆ*

*కాల మేఘమాకాశం వదలి*

*నేల నడుస్తుందా?*

*నడిచే మబ్బునకు – ఊ*

*నవ్వే పెదవుందా?*

*నవ్వే పెదవులకు*

*మువ్వల వేణువులూ! ...*

అనే సినీగీతం మొదట్లో ఆకాశవాణి గీతమే. గోపికా మధురభక్తి మిళితమే! బృందావనంలో వెన్నెలలు రాసక్రీడల్లో వెన్నుడి (నల్లనయ్య) కోసం గోపికలు వెదికే సందర్భాన్ని దేవులపల్లి మనోహరంగా మలిచారీ గీతాన్ని ! అలాగే శివస్తుతితో –

*శివ శివ శివ అనరాదా?*

*శివ నామము చేదా?*

*శివపాదము మీదా – నీ*

*శిరసునుంచ రాదా? –*

అంటూ అల్లిన గీతాన్ని, రాముని పరంగా రామస్తుతితో –

*నీ పదములె చాలును రామా !*

*నీ పద ధూళులె పదివేలూ !*

*నీ దయ గౌతమి, గంగా! రామయ*

*నీ దాసులు  మునుగంగ!*

అనే భావంతో అల్లిన గీతాన్ని కూడ కృష్ణశాస్త్రి రసరమ్య రచనకు, మనోహర కల్పనకు మచ్చు తునకల్లా చూపించ వచ్చు. అంతేకాక

*నదీ సుందరి; సుధా స్యందిని*

*నగాధీశ్వర నందినీ!..*

*నడచి కోనా, నడుమ కానా*

*కడచి వచ్చిన నవఝరీ !    ||నదీ||*

*అందెలా కడియాల గలగల*

*అందమౌ చిరునవ్వు తళతళ*

*మందముగనిట, తొందరగనట*

*మలుపు మలుపూ మధుర భంగిమ! ||నదీ||*

అంటూ 'నదీ సుందరి' గీతాన్ని వర్షానంతరం వేగంగా పరుగెత్తే పైనాన్ని కళ్ళకు కట్టినట్లుగా దేవులపల్లి రచించారు.  'నదీ–సుందరి సుధాస్యందిని- నగాధీశ్వర నందినీ ' అంటూ ఎత్తుకోవడం లోనే యగణాలను గుప్పిస్తూ, కొత్తదనంతో పరుగెత్తుదనం చొప్పించడం ఈగీతంలోని విశేషం. నదీ సుందరి నురగలను నవ్వులుగా, గలగలను అందెలరవళులుగా అభివర్ణించిన మనోహర మిశ్రగతి (3+4) గీతమిది. దేవులపల్లి రచించిన, పైన పేర్కొన్న గీతాలన్నీ 'ఆకాశవాణి' లో లలిత గీతాలుగా అనేక సార్లు మారు మ్రోగి, శ్రోతల గుండెల్లో చోటు చేసుకున్నవే. సమత-సమానత భావాలతో అల్లిన

*నారాయణ! నారాయణ! అల్లా! అల్లా!*

*మా పాలిటి తండ్రీ నీ పిల్లలమేమెల్లా!*

**With Compliments from:**

Cosmic
Stone & Tile Distributors
475 Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400    Fax: (732) 937 6969    www.cosmicstone.com

**Wholesale distributors of:**
***Slabs & Tiles of granite, marble, onyx, crystal glass & engineered stone &***
***Tiles of polished or glazed porcelain, ceramic & concrete***


KRISHNA TOURS & TRAVELS
Latest Models for Comfort & Convenience
Manish Parikh
908-420-1784
www.manishtaxiandlimo.com
Safe and courteous drivers with over 10 years experience
All major credit cards accepted
Airport Services to JFK, Newark, Laguardia Philadelphia and other airports
Casino Trips to Atlantic City, NJ, Foxwoods and Mohegans, CT
US and Canada sight seeing Tour Packages (includes Washington D.C., Hershey Park, PA. New York City, Niagara Falls etc)
Weddings, Sweet 16, Social and Bachelor Parties group transportation.
www.manishtaxiandlimo.com
manish@manishtaxiandlimo.com
Van Wyck Expwy
Kennedy Airport
Astoria Blvd
Grand Central
Pkwy
LaGuardia Airport
NEWARK AIRPORT
USE
EXITS 14 or 13A
495 EAST
Lincoln Tunnel
EXIT 170A
395 NORTH
Washington
Niagara-on-the-Lake 9
Niagara Falls 18
Fort Erie 46
KRISHNA TOURS & TRAVELS
Latest Models for Comfort & Convenience
Manish Parikh
908-420-1784
ALL AIRPORTS AND CASINO TRIPS
SIGHT SEEING TOUR PACKAGE
FOR NEW YORK, WASHINGTON D.C.
NIAGARA FALLS
AND MANY OTHER DESTINATIONS
NEW YORK NIGHT LIFE
SWEET 16 & GIRLS/LADIES NIGHT OUT
SOCIAL & BACHELOR PARTIES
www.manishtaxiandlimo.com
manish@manishtaxiandlimo.com
Safe and courteous drivers with over 10 years experience

*ద్వేషాలు, రోషాలూ తెచ్చేవే మతమైతే //నా//*

*కలహాలూ, కక్షలు కలిగించేది గతమైతే*

*మతం వద్దు – గతం వద్దు – మారణ హోమం వద్దు!*

అనే గీతాన్ని మానవతావాదాన్ని బలపరుస్తూ రచించారు. బాలల కు కూడా అర్ధమయ్యేలా వివరించారు. అలా ప్రభోధ, భక్తి గీతాల్నే కాకుండా దేశభక్తి గీతాలను కూడ దేవులపల్లిగారు అనేకం రచిం చారు. వాటిలో తలమానికంగా

*జయ జయ జయ ప్రియ భారత జనయిత్రీ! దివ్యధాత్రి !*

*జయ జయ జయ శత సహస్ర*

*నరనారీ హృదయ నేత్రి! //జయ//*

*జయ జయ సస్యామల సు-*

*శ్యామ చలచ్చే లాంచల*

*జయ వసంత కుసుమలతా*

*చలిత లలిత చూర్ణ కుంతల*

*జయ మదీయ హృదయాశయ*

*లాక్షారుణ పదయుగళా!... //జయ//*

అంటూ సాగిపోయే గీతాన్ని పరిశీలించవచ్చు. అటు బంకించం ద్రుని 'వందేమాతరం' గీతాన్ని, ఇటు రవీంద్రుని 'జనగణ మన' గీతాన్ని కలగలిపి, దేవులపల్లి ఈ దేశభక్తి గీతాన్ని రచించినట్లు తోస్తోంది. 1933 లో కాకినాడ పి.ఆర్ . కాలేజిలో తెలుగు అధ్యాప కుడిగ పనిచేస్తున్న రోజుల్లో విద్యార్థుల కోసం రాయగా సీత – అనసూయ పాడగా, విస్తృత ప్రచారం పొందిన గీతమది. మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించగానే మద్రాసు ఆలిండియా రేడియో ద్వారా పై గీతం ప్రసారమైంది. ఆకుపచ్చని పంటపొలాలను గాలి కెగిరిపడే భారత మాత పయ్యెదగా అభివర్ణిస్తూ 'చలత్ + చేలాం చలము ' ను చలచ్చేలాంచలం అంటూ ఎగిసి పడే తీరుకు అను గుణ పదప్రయోగం ఈ గీతం విశేషంగా చెప్పవచ్చు. అంతే గాకుం డా గాలికి ఊగే వసంతపు పూల తీగెల్ని భారతి ముంగురులుగా, స్వాతంత్ర్య భావ హృదయాలలోని అరుణారుణ ఆశయాన్ని భారతి పదములకద్దిన లాక్షారసం (పారాణి) లా సంభావించడం సవ్యం గానే గాకుండా దివ్యంగా ఉంది. ఇలా కృష్ణశాస్త్రి , ప్రచురిత గీతా లను పరిశీలిస్తే 'లలిత సంగీతం'లో ప్రసారమైన ప్రజాదరణ పొందిన వైనాన్ని గమనిస్తే, లలిత గీత వికాసానికి దేవులపల్లి గీతాలే పట్టు కొమ్మలుగా నిలుస్తాయి. రాశిలోనూ – వాసిలోనూ రసరమ్యంగా పలకరిస్తాయి.

(తరువాయి వచ్చే సంచికలో)

This Page is sponsored by Pediatric and adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

**Ravi S. Chennapragada, MD, FAAP**

*Board Certified in Pediatrics*
*Experienced and individualized care*

Daytime, evening, or weekend appointments available

*On call 24 hours a day, 7 days week for emergencies*
*Free pre-natal consultation*
*Most insurance plans accepted*

Attending pediatrician at:
*Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center*
*JFK Medical Center ▪ Somerset Medical Center*

*▪ Two convenient locations ▪*

*676 Route 202-206 North, Building 2*
*Bridgewater, New Jersey*
*(908) 927-1155*

*1667 Oak Tree Road*
*Edison, New Jersey*
*(908) 927-1155*

# క్రొత్త చీర...పాత చీర

భావరాజు భారతి

“నీ చీర చాలా బాగుంది” అన్న మాటకి, స్నేహితురాలు కమల “అబ్బే! ఇది చాలా పాత చీర” అని సమాధాన మిచ్చింది. నేను అన్నదేమిటి తను చెప్పినదేమిటనుకున్నాను. ఇల్లాంటి సమాధానం చాలాసార్లు విన్నాను. నేను కూడా చాలాసార్లు ఇల్లాంటి సమాధానం ఇచ్చానని గుర్తురాగానే, ఈసారి మాత్రం అసలలాగ ఎందుకంటామో ఆలోచించా ఆరోజు. అసలు ఆసమాధానం వింటుంటే కమల “అదేమిటీ ఈ చీర గుర్తుపట్టలేదా, చాలాసార్లు కట్టుకున్నానే!” అనాలన్న ప్రయత్నమేమో అనుకుంటా. అమెరికన్లయితే వెంటనే “థాంక్యు” అంటే, నా సెలెక్షన్, కట్టిన పద్ధతి బాగున్నాయని మీరు గుర్తించారు అని అమోదన తెలుపుతారు. మరీ మనం పొగడ్తలని ఎల్లా ఒప్పుకోవాలో తెలీకనో, లేక మొహమ్మాటంతోనో, తోచినట్టు చెప్పి దాటేస్తామనిపిస్తుంది. మనలో మాట, “నీ చీర బాగుంది” అనడం ఆడవాళ్ళు ఆడవాళ్ళతోనే సుమండీ. అదే మాట మొగవాళ్ళు ఆడవాళ్ళతో అంటే కొంప ములుగుతుంది!

ఒకసారి మొహమాటం లేకుండా, పెద్ద పట్టుచీర కట్టుకొచ్చిన నా స్నేహితురాలు సీతగారు, అదేమిటీ భారతి! లతగారింట్లో పార్టీకి అంత సింపుల్ చీర కట్టుకున్నారేమిటి అనేంతవరకు, నేను కట్టుకున్న నలుపుకి జరి అంచున్న వెంకటగిరి చీర బాగానే వున్నదనుకున్నాను. చెప్పొద్దూ ఆ పార్టీలో ఉన్నంత సేపు, అందరూ నన్ను, నా చీరనే చూస్తున్నారని ‘అదోలా’ అనిపించేసింది సీతగారి ధర్మమా అని.

నా చిన్నప్పటినుంచీ ఎన్నోమార్పులొచ్చాయి మన మాటలలో. ముఖ్యంగా అమెరికాలో చాలా సంవత్సరాలున్నాక, “మీ చీర చాలా బాగుంద”ని అనగానే “థ్యాంక్స్” అని కాంప్లిమెంట్ కి సమాధానమివ్వడం నేను కూడా అలవాటు చేసుకున్నాను. అమెరికాలో చాలామటుకు జనాభా, ఎవరన్నా పొగడగానే వారు ఆ పొగడ్తకి సంతోష పడతారు. నేను కూడా ఈ విషయంలో ఆ కోవకే చెందానని ఒప్పుకుంటా. నిజం చెప్పాలంటే చీరని పొగుడుతున్నారా, లేక కట్టుకున్న నన్ను పొగుడుతున్నారా అన్న అనుమానం వస్తుంటుంది అప్పుడప్పుడు. అందుకే నేను “ఆ చీర లో మీరు బాగున్నారనో, మీ చీర సెలెక్షన్ బాగుందనో” అంటాను. అసలు అందమైన చీర ఎన్నిసార్లు కట్టినా అందం తరగదు ఎప్పటికీ. కట్టినవారికి, చూసినవారికి విసుగు రావచ్చేమో, అది వేరే విషయం. చాలాసార్లు కట్టుకున్న చీర విషయంలో “బాగుంద”న్న మాట కి “ఇంతేనా మీరు అనగలిగింది, మరింకెంతో పొగుడ్తారనుకున్నా లేదా “మీది పాత చీరే” అని వెక్కిరింతగా అంటున్నారా? “మీరనుకుంటున్నంత గొప్పచీర కాదు, పాతబడిపోయి, నాకే ఇంక అంత నచ్చట్లేదు అయినా మరోసారి కట్టుకున్నానంతే” అని చెప్పించాలనేమో మరి.

ఒకసారి స్నేహితురాలు ప్రభ నాచీర బాగున్నదనేసరికి, మనసులో మాట పైకి అనేసాను. “ఈ చీర ఆఖరిసారి కట్టుకుని రిటైర్ చేద్దామని అనుకుంటుండగా మీరు బావున్నదంటే మరి కష్టమే” అని తప్పించుకున్నా. అసలు విషయం కొన్నిసార్లు కట్టాక బోరు కొట్టింది ఈ చీర.

ఒక సారి క్రిస్టమస్ పార్టీ కెళ్ళినవారింట్లో, ముందు సంవత్సరం అదే టైములో తీసిన ఫోటోలు చూస్తూ, విమలగారు ఖంగారుగా,”అయ్యో! క్రితం సంవత్సరంలో కుడా ఇక్కడ పార్టీకి ఈ చీరే కట్టుకున్నానే” అని వాపోయింది. విమలగారికి ఇక పార్టీలో ఉన్నంతసేపూ ఆ ఫోటో, తన చీర తప్ప మరేం తోచలేదని తెలిసి పోయింది నాకు. బహుశా విమలగారికి రాత్రి నిద్రపట్టలేదేమోనన్న అనుమానం వచ్చింది కూడా నాకు.

మావారు చాలాసార్లు అంటూ వుంటారు. మగవాళ్ళకిన్ని సమస్యలుండవు. కొన్నే బట్టలుంటాయి. అవే మార్చి, మార్చి వేసుకుంటాం. రంగులు, ఫ్యాషన్లు ఆడవారికి ముఖ్యం కానీ తమ కంత కాదంటారు. ఇంత వరకు ఎప్పుడూ, ఎక్కడా, ఏ సందర్భంలోనూ, ఏ మగవారు మావారిని. “అదేమిటండీ, మీరు మళ్లీ అదే షర్ట్ వేసుకున్నారు?” అనలేదు(ట). ఒకవేళ అన్నా, నాలా బాధ పడరు. అందుకే బయటకెళ్ళాలంటే ఏ చీర ఎక్కడికి ఎన్నిసార్లు కట్టుకున్నానో, ఎంతమంది ఆ చీర చూసేశారో, ఇది ఇప్పటి ఫ్యాషనో కాదో, అసలు క్రిందటి సారి ఫలానా వాళ్ళింటికి ఇదే కట్టుకున్నానేమో లాంటి అనుమానాలతో అనవసరంగా ఖంగారు పడ

తానంటారు మావారు. ఇంజనీర్ బుర్రతో మావారు నాతో చాలా సార్లు చీరని అంటే రంగు, అంచు, పేరు వగైరా వర్ణిస్తూ ఎప్పుడు, ఏ సందర్భంలో, ఎవరింట్లో ఏ పెళ్లికి, ఎవరి పుట్టినరోజు, ఏ జంట ఏనివర్సరి పార్టీకో, ఎలాంటి తె.క.స. ఫంక్షన్ కో తెలిపే కంప్యూటర్లో 'ఎక్సెల్' స్ప్రెడ్-షీట్లో పెట్టి ఫంక్షన్ బట్టి, కట్టిన చీర కట్టకుండా జాగ్రత్త పడచ్చని సలహా ఇచ్చారు కూడా! తెలివి మీరి "ఆమాత్రం దానికి కంప్యూటర్లో ఎందుకులే" అని దాటేసేదాన్ని.

ఫ్యాషన్ అంటే ఒక పాత జోక్ గుర్తుకొచ్చింది. పారిస్ లో ఒక టైలర్ ఒకావిడకి డ్రెస్ కుట్టి తొందరగా, కంగారుగా వెళ్తున్నాడుట. ఆలస్యమయితే ఫ్యాషన్ మారిపోతుందేమోనని! చీరలతో ఆ బాధ లేదు.

మా ఇంట్లో పార్టీ రోజు ఎప్పుడూ జరిగే సీన్ ఏమంటే, చీరల బీరువా తెరచి, ఏ చీర కట్టుకోవాలా అని మొదలయిన ఆలోచనతో మొదలు. చేతికందిన చీర చూస్తూనే అది ఎవరిచ్చారు, ఎప్పుడి చ్చారు, ఏ సందర్భంలో ఇచ్చారు, చీర ఖరీదు ఎంతయి వుంటుంది, అసలారోజు జరిగినవన్నీ చరిత్రగా గుర్తుచేసుకోవడమే కాదు, మావారు పార్టీకి తయారవుతున్నారనే విషయం మరచి పోయి చీర తాలూకు వివరాలన్నీ ఏకరువు పెట్టి, ఇంతలోకే మనసు మార్చుకుని మరొక చీర మరొక కథ చెప్పేలోగా, మావారు గదిలోంచి జారుకున్నారని తెలిసి కొంతకోపం, కొంత నామీద నాకే జాలి వేస్తుంది. ఒక్కొక్కప్పుడు, నేను కట్టుకున్న చీర ఎంత క్రొత్తదో, ఎన్ని సార్లు కట్టుకున్నానో, ఎక్కడకొన్నదో ఏవే వో కథలు చెప్పుకుపోతోంటే అసలు మావారికి నామాట ఒక్కటీ వినపడలేదే నన్న బాధ మాత్రం మిగులుతుంది. మావారే ఇటువంటి మనిషేమోనని. ఇంకా పోతే, 'అనవసరమైన విషయా లు' జాబితాలో నా చీరల కథలు ఎప్పుడో చేర్చేశారు మావారు.

మన తెలుగువారి సంస్కృతిలో ఇంటికి వచ్చిన బంధు మిత్రులకు వస్త్రాలను బహుకరించడం, పెళ్ళిళ్ళు, పండుగలు, పూజల సందర్భంలో ఇంటికి వచ్చిన బంధుమిత్రులకు వస్త్రాలను బహుకరించడం, వాళ్ళ ఇళ్లకు వెళ్ళినప్పుడు కూడా బట్టలు బహుకరించడం పరిపాటు. అనాదిగా వస్తున్నా, ఈ మధ్య ఆ అలవాటుని మారిస్తే బాగుండుననిపిస్తుంది మావారికి. ఎదురు గానో, పరోక్షంగానో మా ఆడవాళ్ళకు మితిమీరిన చీరలున్నాయని వారి అభిప్రాయం వెళ్ళబుచ్చుతూనే వుంటారు సమయం చూసు కుని. అసలు విషయం ఏమంటే, ఆడవాళ్ళు తమకోసం కన్నా మిగత ఆడవాళ్ళ పొగడ్తలకోసం, గుర్తింపుకోసమే చీరలు కడతాం అనిపిస్తుంది. తరతరాలుగా చీరలు కడ్తున్న ఆడవారి చీరల కథలు ఎన్ని చెప్పుకున్నా తరగవు. చివరిసారిగా మరొక్క మాట.

నా స్నేహితురాలు ఉమ, 80ఏళ్ళ వాళ్ళ అమ్మ గురించి ఎప్పుడో అన్న మాట గుర్తుకొస్తోంది. ఆరోజు కట్టుకోడానికి ఒక చీర, మర్నాడు కట్టుకోడానికి మరొకటి, బయటకెళ్ళినప్పుడు రెండు చాలు, అంతకన్నా ఎందుకు చీరలనేవారు. ఈనాటికీ అవిడ ఎంతో సింపుల్ గానూ, అంత నిండుగాను కనిపిస్తారు.

ఎన్నో చీరలున్న నా బంధువులు, స్నేహితురాళ్ళకు ఒక చిన్న సలహా. ఒక కొత్త వస్త్రం కట్టుకున్నరోజు, ఒక పాత వస్త్రాన్ని దానం చేయ్యమన్న స్వామి సత్యసాయిబాబాగారి మాటను తలచు కుంటే, చీరల మీద మమకారం తగ్గుతుందేమో నని నా నమ్మకం. నిజం చెప్పాలంటే ఆ సలహా నాకూ వర్తిసుంది! కొత్తచీర కట్టుకున్న సంతోషం ఒక ప్రక్క వున్నా, అసలు విషయం మేమంటే, చీరలే కాదు, బట్టలు, వస్తువులు ఏవి దానంచేసినా, ఆరోజు మనస్సులో, లేనివారికిచ్చామన్న తృప్తి కలుగుతుంది నాకు. ఇండియా వెళ్ళి నప్పుడల్లా కొన్నిచీరలు తీసుకెళ్ళి వాడుకోగలిగిన వారికివ్వడం మనమంతా చేస్తూనే ఉన్నాం. అదొక తృప్తి.

చీరల గురించి, "తెలుగుజ్యోతి" వ్యాసం రాస్తున్నాను అనగానే మావారి సలహా: అమెరికాలో చీరాలు దానంగా పుచ్చుకొవడానికి ఉండరు. అందుకని ఎక్కువయిపోయిన చీరలతో బొంతలు చెయ్య మని. బొంతలు శీతాకాలంలో కప్పుకోవడానికి, వేసవికాలంలో వనభోజనాలలో, పిక్నిక్-లలో గడ్డిమీద కూర్చోడానికి పనికొస్తా యి. చీరల samples తో సంచి చేసుకుంటే ఆ చీరలన్నీ మన కళ్ళ ముందే ఉంటాయి కదా! మరీ మీరేమంటారు?

---

కాలేజీకి లేట్ గా వచ్చిన తాయారుని గేట్ దగ్గరే ఆపేసి "ఇంత లేటయిందేమని అడిగాడు ప్రిన్సిపాల్ పరబ్రహ్మం. "నేను తొందరగానే బయల్దేరానండీ. దారిలో ఆలస్యమయింది." జవాబిచ్చింది తాయారు. "పక్క వీధి నుంచి రావడానికే?" ఆశ్చర్య పడ్డాడు పరబ్రహ్మం. "మరే! రోజూ నా వెంటపడే రాజు చాల మెల్లిగా నడుస్తున్నాడు. నేను ఫాస్ట్ గా వస్తే బావుండదు కదా. అందుకని నిదానం గా వచ్చాను " అంటూ తాయారు సిగ్గుతో వంకరలు పోయింది.



# Would you like to straighten your smile?

## 5 Reasons why braces at our orthodontic practice is right for you

- ***Ask Friends and Neighbors who they use or who they've heard is the best.***
  We've earned our reputation in the community with over 25 years of more than satisfied parents and patients. We're confident that when you ask... our name will be the one they mention.
- ***The Atmosphere is one that your child likes and you like.***
  Ours is a friendly, family atmosphere (Check us out...Anytime)
- ***The Doctor always communicates with the patient and parent.***
  You always receive clear, consistent and understandable communication ... Every Visit!
- ***Your needs are considered when scheduling and rescheduling appointments.***
  We're open 5 days a week, and we have early AM (7am) and evening hours (until 9:00 p.m.) available weekly to accommodate your child's after school activities and/or your hectic schedule.
- ***You receive assistance with insurance and payment plans.***
  We offer in-house interest free budget plans and we can charge your credit card, debit card or flex card monthly for your convenience. We also participate with Care Credit.

We Are In-Network providers with: GUARDIAN UNITED CONCORDIA Horizon MetLife Aetna CIGNA
and many more

Sterritt, D'Avanzo, Vives
RARITAN VALLEY Orthodontics

Somerville/Bridgewater
Branchburg
901 U.S. Hwy 202
Raritan, NJ 08869
908-231-1860
**www.fivestarorthodontics.com**

# $500 off Orthodontic Treatment

Must present this ad at consultation. Not valid with any other offer or prior services.
offer expires July 31, 2011

# నాకు నచ్చిన భాగవత పద్యాలు

మధు అన్నా (తె.క.స. ట్రస్టీ – కమ్యునిటీ వ్యవహారాలు)

అమెరికాకు వచ్చి జీవితం స్థిరపడిపోయి, మళ్ళీ ఇండి యాకు తిరుగు ప్రయాణం ఆలోచనలు బుర్రలో మెదలుతున్న సమయం లో, తెలుగు కళా సమితి ఎన్నికలలో ట్రస్టీగా ఎన్నిక అవడం, వెంటనే కాశీనాథుని రాధ–భావరాజు భారతి గారి ఆధ్వర్యం లో మరికొంత మంది తెలుగు భాషాభిమానులు కలసి నడుపు తున్న "సాహితీ వేదిక" అనే తెలుగు సాహితీ సంస్థతో పరిచయం ఎర్పడటం ఈ మధ్య జరిగింది. అలాగే నేను తెలుగు కళా సమితి కమిటీ ట్రస్టీగా మఱియు 2012-2014 కమ్యునిటీ వ్యవహారాలు కమిటీ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం రోజునే జరిగిన సాహితీ సభలొ శ్రీశ్రీ గారి "కళారవి" కవితను చదవడం కాకతాళీయంగా జరిగిపొయింది. మళ్ళీ మే 13, 2014 న బ్రిడ్జి వాటర్ గ్రంథాలయం లొ బమ్మెర పోతనామాత్యుల వారి శ్రీ మదాంధ్ర మహా భాగవతం మీద ఆచార్య డాక్టర్ సుందరం గారి ప్రసంగం జరగడం అందులో నేను కూడా కొన్ని పద్యాలు చదవడం నాకు చాలా సంతోషాన్ని కలిగించింది. సభలొ పాల్గొన్న శ్రీ కాశీనాధుని సాంబశివరావు గారి లా గంభీరమయిన కంఠంతో ఫద్యాల్ని పాడలేక పొయినా, నా శైలి లొ పఠనం చేసిన ఫద్యాల గురించి, వాటి భావార్థాల్ని ఇక్కడ చెప్పాలనిపించింది. పన్నెండుస్కంధాలతొ దాదాపు పదివేల ఫద్యా లు మరియు గద్యంతొ కూడిన మహాభాగవతం గురించి, సహజ కవి పోతన మరియు ఆయన సమకాలీనుకుల గురించి సభలొ ప్రసంగించిన ముఖ్య అతిథి శ్రీ సుందరం గారు చెసిన వాఖ్యానం చాలా విషయాలు తెలియపరచింది. చిన్నతనంనుంచి తెలుగు పట్ల అభిమానం, తెలుగు రచయితలు, కవుల విశిష్ఠత గురించి తెలిసినవాడిని అవడం వలన, సాహితీవేదిక వారు నన్ను భాగ వత పద్యాలు పాడమన్నప్పుడు ఎగిరి గంతేసాను. అంతే, భాగ వత పద్యాలు గురించి ఒ రెండు వారాలు , నా ఆఫీసు వర్కు పోగా దొరికిన కొద్ది సమయంలొ కొంత పరిశోధన, అధ్యయనం చేసాను. ఆ మహా గ్రంధాన్ని పది రొజుల్లో అర్థం చేసుకొవడం అంత సులభం కాద ని నాకర్థమయింది. కొన్ని పద్యాలు ఎన్నుకొన్నాను. సమా వేశంలో సమయాభావం వల్ల నాలుగు పద్యాలు మాత్రమే చదవ గలిగాను. ఇందాక చెప్పినట్లుగా నేను చదివిన పద్యాలు వాటి గురించి నా అధ్యయనం తెలియ చెస్తాను. అందరి నోళ్ళలొ నాను తూ ఉండే బహుళ ప్రాచుర్యం పొందిన పద్యాలు కాకుండా, కొంత కొత్తగా, విశిష్టత కలిగిన వేరు వేరు పద్యాలను ఎన్నుకొన్నాను.

రామాయణం శ్రీరాముని కథను వివరిస్తే, భారతం కురు పాండవుల కథను వివరిస్తుంది. భాగవతం శ్రీకృష్ణుని కథని వివరి స్తుందని వెంటనే అనిపిస్తుంది. కాని కృష్ణుడు భారత భాగవత రెండింటిలోను కనిపిస్తాడు. అంతేకాదు పోతన ఆంధ్రీకరించిన భాగ వతంలో రామాయణ, భారత కథలు కూడా చెప్పబడతాయి. ఇందులో కథలు, శృంగారాలు, వైరాగ్యాలే కాదు వివిధవిషయాల వివరాలు, సాహిత్యప్రక్రియలు కూడా ఉన్నాయి. మహా భారతం లో శ్రీ కృష్ణుని రాజకీయ చాతుర్యం, శిష్ట రక్షణా సంకల్పం వ్యక్త మయితే, శ్రీమద్ భాగవతం శ్రీహరి గొప్పతనాన్ని, హరిభక్తి ప్రభా వాన్ని, భాగవతుల సద్భక్తి శక్తినీ కరతలామలకంగా చూపిస్తుంది. శ్రీమద్ భాగవతం బహు కథా రత్నాల మణిపూసల హారం. "పురా *అపి నవ ఇతి పురాణః*". ఎంతో పురాతనమైనదై ఉండి ఎప్పటి కప్పుడు సరికొత్తగా స్ఫురిస్తుండేది పురాణం. శ్రీ భాగవత మహా పురాణం అష్టాదశ పురాణాలలోనిది, కావ్యత్రయం లోనిది. అలాంటి పురాణాలు మనకి చాలాఉన్నాయి. వాటిలో ప్రధానమైనవి అష్టా దశ పురాణాలు. అవి మత్స్య, మార్కండేయ, భాగవత, భవిష్యత్, బ్రహ్మాండ, బ్రాహ్మ, బ్రహ్మ, వైవర్త, వామన, వాయవ్య, వైష్ణవ, వారాహ,అగ్ని, నారద, పద్మ, లింగ, గరుడ, కూర్మ, స్కాందములు యని పదునెనిమిది. వానిని అష్టాదశ పురాణాలు అంటారు. ఇంకా అష్టాదశ ఉపపురాణాలు ఉన్నాయి. అవి – ఉశన, కపిల, కాళి, సనత్కుమార, శంభు, సౌర, దౌర్వాస, నందీయ, నారసింహ, నారదీయ, పారశర, అంగీరస సంహిత, భృగు సంహిత, మారీచ, మానవ, వాశిష్ఠ, లింగ, వాయు పురాణములు – యని మరో పదునెనిమిది. భాగవత మహా పురాణాన్ని వ్యాసమహర్షులవారు సంస్కృతంలో రచించారు. ఈ మూల భాగవత రచనా కాలన్ని నిర్ణ యించడం కష్టం. ఇది అతి పురాతనమైనది అన్నది నిర్వివాదాం శం. అట్టి మహాభాగవతానికి బమ్మెర పోతన తెలుగుసేత చేయుట తెలుగుజాతి అదృష్టం.

హైందవ జాతీయ సాహిత్యంలో ముఖ్యమైనవి మూడు. శ్రీమద్ రామాయణ, మహా భారత, శ్రీమద్ భాగవత కావ్యాలు. వేదాలు హిందూ ధర్మానికి పునాదిరాళ్ళు, ఈ కావ్యత్రయం స్తంభాలులాం టివి. రామాయణంలో ధర్మానికి కట్టుబడే జీవన విలువలకు ప్రాధా న్యం, భారతంలో ఫలవంతమైన జీవనానికి ప్రాధాన్యం. భాగవతం లో శ్రీహరిమీది భక్తికీ, పారమార్థానికి ప్రాధాన్యం ఇవ్వ బడ్డాయి. సంస్కృతభాషలో వ్యాసమహర్షులవారు రచించిన శ్రీమద్ భాగవతా న్నిబమ్మెర పోతరాజు తెలుగులో పన్నెండు స్కంధాల బృహత్తర గ్రంధంగా తెనిగించాడు. ఇందులో మొదటి ఎనిమిది స్కంధాలు (1, 2, 3, 4 మరియు 7, 8, 9, 10 స్కంధా లు) పోతన కృతమని మిగిలిన 5, 6 స్కంధాలు గంగన, సింగనల కృతి అని, 11 మరియు 12 స్కంధాలు నారయ కృతి అని స్థూలముగా అనుకోవచ్చు. మహాకవి పోతన జీవితకాలం క్రీ. శ. 1378 నుండి 1460 అని పరిశోధకులచే నిర్ణయింపడినది. సంస్కృ త మహాభాగవతాన్ని ప్రాంతీయ భాషాంతీకరణ చేసినవాటిలో ఇదే ప్రప్రథమమైనది అంటారు. వీరి ఇతర కృతులు వీరభద్ర విజయ ము, నారాయణ శతకము, భోగినీ దండకము. మహాకవి పోతన సహజ కవి. పోతన రచనాశైలి చక్కెరపాకం ఆపాతమధురమని మహాపండితులు పేర్కొంటారు. పండిత పామరుల నిరువురను మెప్పిస్తుంది. ఇష్టమైన పద్యం లేదా ఇష్టమైన కథనం లేదా మొత్తం గ్రంధం ఏదైనా సరే విడిగా చదువుకోవచ్చు రసపూర్ణంగా స్వసంపూర్ణంగా ఉంటాయి. ఇందుకు భాగవతంలోని ఒక పద్యమే నా రానివాడు తెలుగువాడే కాదనెడి నానుడే దీనికి నిదర్శనము. భాగవతంలో కథలు, శృంగారాలు, వైరాగ్యాలు, పద్యాలే కాదు వివిధ విషయాల వివరాలు, సాహిత్య ప్రక్రియలు చాలా ఉన్నాయి.

భాగవత మహాపురాణం అంటేనే భగవంతుని గురించి, భగవంతునికి చెందిన భాగవతుల గురించి. భగవంతుడు సర్వాం తర్యామి, సర్వమయుడు, సర్వశబ్దవాచ్యుడు కదా. కనుక, ఈ పురాణంలో సర్గ (సృష్టి) మొదలు ప్రళయం వరకు సర్వము వస్తాయి. అవతార పురుషులు, భాగవతులు, భక్తులు అందరి




Raja Kanukollu
Broker Associate

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis....just 20 minutes of your time!

Century 21
Real Estate for Your World

*Meet Rajagopal Kanukollu..........*

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com

కథల సమాహారం కూడా యిందులోనే ఉంటాయి. అందుకని భాగవత పురాణాన్ని ఒక మహా విశ్వం అనవచ్చు. విశ్వం లోని సర్వం దీనిలో సూచింపబడతాయి ఈ క్రింద నేను చదివిన పద్యాల్లో మూడింటిని పొందుపరుస్తున్నాను.

**మొదటి పద్యం:**

*కం. మకరమొకటి రవి జొచ్చెను*

*మకరము మఱియొకటి ధనధు మాటున డాగెన్*

*మకరాలయమున దిరిగెడు*

*మకరంబులు కూర్మరాజు మఱువున కరిగెన్ (8-114)*

**అర్థం :** మకరం = మకరరాశి లో ఉన్న మకరము (ద్వాదశ రాశులు – 1. మేషము 2. వృషభము 3. మిథునము 4. కర్కాతకం 5. సింహము 6. ధనుస్సు 7. మకరము 11. కుంభము 12 మీనము } - ఒకటి = ఒకటి; రవిన్ = సూర్యుని, జాతక చక్రములో రవి స్థానమును - చొచ్చెన్ = చేరెను. మకరము = నవనిధులలోని మకరము { నవనిధులు – 1మహా పద్మము 2. ఫద్మము 3. శంఖము 4 మకరము 5 కచ్ఛపము 6ముకుందము 7 కుందము 8నీలము 9వరము} - మఱియొకటి = ఇంకొకటి ధనధు = కుబేరుని { ధనధుడు = ధనమునిచ్చువాడు, కుబేరుడు} - మాటున = రక్షణలో - డాగెన్ = దాగినది. మకరాలయుమున = సముద్రమునందు { మకరాలయుము = మొసళ్ళకు నిలయము, సముద్రమున } తిరిగెడు = సంచరించెడి – మకరంబులు = మొసళ్ళు - కూర్మరాజు = ఆది కూర్మము - మఱువున్ = చాటున – కున్ = కు - అరిగెన్ = వెళ్ళెను.

**భావం:** మేరుపర్వతంలా ఉన్న మొసలి తలను విష్ణువు సుదర్శన చక్రం తొ ఖండించాడు. ఆదృశ్యాన్ని చూసి ఆ భయాన కమైన సుదర్సన చక్రం తన పైకి వస్తుందేమోనని భయపడి రాశులలో ఒకటయిన మకరం సూర్యుని వెనక చేరింది. నిధులలొ ఒకటయిన మకరం కుబేరుని శరణు కోరి ఆయన వెనక దాక్కుం ది. సముద్రంలొ ఉన్న మొసళ్ళన్ని ఆదికూర్మం అయిన తాబేలు కిందకు దూరిపోయాయి. ఈ కంద పద్యం చాలా చమత్కారంగా ఉంటుంది. మకరం అనే పదానికి రకరకాల అర్థాలు ఉన్నాయి. ఆ పదాలను ఉపయోగించి సాగుతుంది ఈ పద్యం. నక్షత్ర మండలంలో ఉన్న రాశి మకరాన్ని, కుబెరుని వద్ద ఉన్న మకరం అనే పేరు గల నిధిని, మామూలుగా మకరం కు ఉన్న అర్థం మొసలి ని తీసుకొని ఒకే పద్యంలో నానార్థాలు వచ్చేలా ఎంతో అందంగా రచించాడు పోతన.

**రెండవ పద్యం:**

*తే.గీ. ఫద్మరాగాది రత్న ప్రభాసమాన*

*మహితకాళియ ఫణి ఫణా మండపమున*

*నళినలొచన విఖ్యాత నర్తకుండు*

*నిత్యనైపుణమున బేర్చి నృత్యమాడె (10,1-665.1)*

**అర్థం :** ఫద్మరాగాది - ఫద్మ రాగ = కెంపులు – ఆది = మొదలైన - రత్న ప్రభాసమాన - రత్న = రత్నముల చెత – ప్రభాసమాన = మిక్కిలిగా వెలుగుచున్న – మహిత = గొప్ప - కాళియ ఫణి ఫణా - కాళియ = కాళీయుదు అనెడి – ఫణి = పాము - ఫణా = పడగలనెడి – మండపమునన్ = వేదికపైన – నళినలొచన = పద్మాక్షుడు, కృష్ణుడు - విఖ్యాత = ప్రసిద్ధుడైన – నర్తకుండు = నృత్యము చేయువాడు - నిత్యనైపుణమున బేర్చి – నిత్య = శాశ్వతమైన – నైపుణమునన్ = నేర్పు చేత - పేర్చి = అతిశయించి - నృత్యమాడె = నాట్యములు చేసెను.

**భావం:** యమునానది అలల ధ్వనులు మృదంగ సవ్వడులుగా, బృందావనంలోని తుమ్మెదలు గాయకులుగా ఝుమ్మని పాడు చుండగా కలహంసలు, బెగ్గురు పక్షుల అరుపులు తాళాలుగా, ఆకాశము నుంచి దేవత గంధర్వులు ప్రేక్షకులుగా చూచుచుండగా కెంపులు మొదలైన రత్నముల చేత అలంకరించబడినట్లుగా ఉన్న కాళీయుని పడగలే వేదికగా విఖ్యాతమైన నర్తకుడు పద్మా క్షుడు బాలకృష్ణుడు తన నాట్యకళానైపుణ్యముతో అతిశయించి నాట్యము చేసెను.

*కం. మా మా వలువలు ముట్టకు*

*మా మా కొనిపోకుపోకు మన్నింపు తగన్*

*మా మాన మేల కొనియెదు?*

*మా మానసహరణమేల? మానుము కృష్ణా! (10.1-821)*

**అర్థం :** మా మా = మావి మావి,మా అందరి; వలువలు = వస్త్రములు; ముట్టకు = తాకవద్దు; మా మా = నాయనా; కొనిపోకుపోకు = పట్టుకొని పోబోకుము; మన్నింపు = మా మాట

# SUMA FOODS

**Teluguvaari Abhimaana Ruchi**

Quality, Taste
and Service

Ganesh
Murti





Snacks & Sweets by mail
For all your festival needs
Bobbatlu, Khaja, Kajjikaya
Mixture, Burelu and more

We ship anywhere
in the world

Fine Indian catering (Veg/Non-veg)
Event planning & management
Welcome packs & Gift packs
On-site preparation for
Weddings, Munj and
other large events

1184 Cozzens Lane, North Brunswick, NJ 08902 **(732) 940-1300** **sumafoods.com**

## Asalatha "Asha" Vikuntam

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

## Abrams, Hutchinson & Associates

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

విను; తగన్= చక్కగా; మా = మా యొక్క; మానము = మర్యాదను; ఏల = ఎందుకు ; కొనియెదు = తీసెదవు; మా = మా యొక్క; మానస = మనస్సు; హరణము = అపహరించుట; ఏలన్ = ఎందుకు; మానుము = విడువవు; కృష్ణా= కృష్ణుడా;

**భావం:** నాయనా కృష్ణా! మా వస్త్రములు తాకవద్దు. మా మాట విను. మా సిగ్గులు తీయకు. మా మనస్సులు దొంగిలించకు. ఈ ప్రయత్నం వదిలిపట్టు. ప్రసిద్ధమైన గోపికా వస్త్రాపహరణం ఘట్టం లోని ఈ పద్యం గోపికలు కృష్ణునితొ పెట్టుకున్న బహు చక్కటి మొర ఈ కంద పద్యం. అక్షరం మ 7 సార్లు ( మకారం 11 సార్లు)వృత్యనుప్రసంగా ప్రయోగింపబడిన పద్యం ఇది. మా మా - మావి మావి,మా అందరి; మామా – సంభోధన; మా మాన = మా యొక్క మానం; మా మానస – మా యొక్క మనస్సులు అని మా మా 4 సార్లు వాడిన యమకా లంకారం పద్యానికి సొగసులు అద్దింది. గోపికలు అంటె ఆత్మలు. కృష్ణ అంటే బ్రహ్మ తత్వం. వలువలు అంతే అవిద్యా ఆవరణలు. మా అంటే అహం కారం. అనుకుంటే వచ్చే శ్లేష విశిష్టమైన అలంకారంగా భాసి స్తుంది. ప్రజ్ఞ అనే తల్లితో పుట్టినది బ్రహ్మ తత్వం కనుక జీవునకు మామ అయింది. గొపికలనే ఆత్మలు లేక జీవులు కృష్ణ అనే బ్రహ్మ తత్వం ను మా మా అని సంబోదిస్తున్నారని అర్థం చేసుకొవచ్చు.

పోతన ఎంతటి రామభక్తుడో మనకందరికి తెలుసు. ఆందుకే భాగవతగ్రంధములోని ఆఖరి స్కంధము అయిన దశమ స్కంధములొ చివరిగాఉన్న రామపద్యాన్నే మూడవ నేను ఇక్కడ పొందుపరుస్తున్నాను.

*మా. జగదవనవిహారీ! శత్రులోకప్రహారీ!*
*సుగుణవనవిహారీ! సుందరీమానహారీ!*
*విగతకలుషపోషీ! వీరవర్యాభిలాషీ!*
*స్వగురుహృదయతోషీ! సర్వదాసత్యభాషీ! (12-53)*

**అర్థం:** జగదవనవిహారీ = శ్రీరామా {జగదవనవిహారుడు - జగత్తును అవన (రక్షించుట)కై విహరించువాడు, రాముడు}; శత్రులోకప్రహారీ = శ్రీరామా {శత్రులోకప్రహారుడు - శత్రువుల సమూహమును సంహరించువాడు, రాముడు}; సుగుణవనవిహారీ = శ్రీరామా {సుగుణవనవిహారుడు - సుగుణములు అనెడి వనమున విహరించువాడు, రాముడు}; సుందరీమానహారీ = శ్రీరామా {సుందరీమానహారుడు - అందగత్తెల అభిమానమును హరించువాడు, రాముడు}; విగతకలుషపోషీ = శ్రీరామా {విగతకలుషపోషుడు - విగతకలుష (కళంకరహితులను) పోషించువాడు, రాముడు}; వీరవర్యాభిలాషీ


THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45 AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

(In Financial Services since 1976)



TAX SAVINGS and/or DEFERRALS

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- *Tax Planning and Preparation*
- *Accounting and Auditing Services*
- *New Business Setup*
- *Financial Statements: Compilations, Reviews & Audits*
- *Sales Tax and Payroll Tax Returns*
- *Financial and Compliance Services for Government Programs*
- *For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits*

*CALL ME AT 732-539-0924*

= శ్రీరామా {వీరవర్యాభిలాషుడు - వీరవర్యులచేత అభిలషింప దగినవాడు, రాముడు}; స్వగురుహృదయతోషీ = శ్రీరామా {స్వగురుహృదయతోషుడు - తన గురువునకు సంతోషము కలిగించువాడు, రాముడు}; సర్వదాసత్యభాషీ = శ్రీరామా {సర్వదాసత్యభాషి - ఎల్లప్పుడు సత్యమే పలుకు వాడు, రాముడు}.

**భావం:** శ్రీ రాముని ప్రార్ధిస్తున్నట్లుగా ఉండే ఈ పద్యం మానవులకు ఉండవలసిన లక్షణాలను విశదీకరిస్తుంది. జగత్తును రక్షించుటకై జన్మించిన వాడు శత్రువుల సమూహమును సంహరించువాడు, సకలగుణాభిసంపన్నుడు, అందగత్తెల అభిమానమును హరించు వాడు. కళంకరహితులను పోషించువాడు, వీరవర్యులచేత అభిల షింపదగినవాడు, తన గురువునకు సంతోషము కలిగించువాడు, ఎల్లప్పుడు సత్యమే పలుకు వాడు అయినటువంటి శ్రీ రామా నీకు నా వందనములు.

ఈ విధంగా శ్రీ రామునికి వందనంతో నా ఈ ప్రధమ ప్రయత్నాన్ని మీ ముందుంచుతున్నాను. పలుకుపలుకునా రసా లూరే శ్రీమద్ భాగవతంలో మరికొన్ని పద్యాలతో ఇంకోసారి మళ్ళీ కలుద్దాం. స్వస్తి.

## నేను నడిచిన దారి (రెండవ భాగం)

కాశీనాధుని రాధ (డోవర్, న్యూజెర్సీ)

గత సంచికలో నేను చెప్పిన కధ కి ఇది కొనసాగింపు. మానసిక ఇబ్బందులు గల సంతానాన్ని పెంచి పెద్ద చెయ్యడం అనే ఈ సమస్యల ఒడుదుడుకుల మధ్య చాలా ఏళ్ళు గడిపిన మేము, కె.డి.బి. సంస్థను మొదలు పెట్టి ఈనాడు నడుస్తున్న దారి ఇది. నేను ఇంతకుముందు చెప్పిన కధ ఎవరిని స్పందిప జేస్తుందో నాకు తెలియదు. ఎందుకంటే లోకంలో ఒకరికి నచ్చినది మరొకరి నచ్చుతుందన్న గ్యారంటిలేదు. పైపెచ్చు ఇది చాలా మందికి పరిచయం లేని విషయం. అన్ని విషయాలు అందరికి నచ్చకపోవడంలో తప్పులేదు. దేన్నీ గురించి అయినా అందరికి స్పందన కలగాలి అనుకోవడం "మనకు నచ్చిన కూర అందరికి నచ్చాలి" అనుకోవడం లాంటిది. ఈ సంస్థ గురించి ఇంకొంచం తెలు సుకోవాలనే ఆసక్తి ఉన్న వాళ్ళకోసం, కొన్ని వివరాలు, మరో చిన్న కధ. ఇందులో కధావస్తువు-ఇంకొంచం చెయ్యాలి, చెయ్య గలగాలి అన్న తపన మాత్రమే. ఇది మేము సాధించిన విజయం గురించిన కధ కాదు. ఎవరూ పట్టించుకోని మారుమూల పల్లె టూళ్ళలో ఉండే మానసిక ఇబ్బందులు ఉన్న పిల్లలకు మాకు చేతనైనంతలో సహాయాన్నిఅందజేసి, తద్వారా వారిబ్రతుకు కొంత వరకు బాగుపడే అవకాశాన్ని కలిగిస్తున్నామనే ఆత్మతృప్తికి సంబంధించిన కధ.

కె.డి.బి. సంస్థలో శిక్షణ పొందుతున్నబాల బాలికలకి, బస్సు సదుపాయం, యునిఫారం, మధ్యాహ్నం భోజనం, సాయం కాలం ఉపాహారంతో బాటు, స్పెషల్ ఎడ్యుకేషన్, స్పీచ్, ఫిజియో థెరపీలు, ఒకేషనల్ ట్రైనింగ్ అన్నీ ఉచితం. కె.డి.బి. సంస్థలో పైన చెప్పిన సేవాకార్యక్రమాలే కాకుండా, పిడియాట్రిక్ చెక్ అప్ రెండు వారాలకి ఒకసారి, మూడునెలలకి ఒక సారి న్యూరాలజిస్ట్, సైకియా ట్రిస్ట్ వచ్చి పరిక్షించడం కూడా జరుగుతుంది.

*2004* లో మొదలైన కె.డి.బి సంస్థ ఎలకుర్రు, అవనిగడ్డ, బందరు అనే చోట్ల మూడుపువ్వులు పూసింది. ఇంకా ఆరు కాయ లు కాయాలి. ఇందులో సహాయం పొందుతున్నపిల్లలు సుమారు వందమంది మాత్రమే.కాని అవసరం ఉన్నది మన దేశపు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న లక్షలాది పిల్లలకి. మేము ఈ సంస్థని ప్రారంభిం చినది మొదలు *2007* దాక ప్రత్యేకించి ఎవరినీ ధనసహాయం కోర లేదు. *2007* నుంచి తెలిసిన స్నేహితులు, బంధువుల వద్ద నుంచి కొంత సహాయం మాకు లభిస్తోంది. కాని మా ఆశకు అంతులేదో, లేక ఈ సమస్యే అంతులేనిదో తెలియదు. కాని మేము ఇంకా ఏం చేస్తే బాగుంటుందా అని చూస్తున్నాము. ప్రస్తుతం మా సంస్థలో జరుగుతున్న కొత్త సంగతులు ఇవి.....

దూరంగా వేరే ఊళ్ళలో ఉండి, మా ఊరి దాకా రాలేని వారికి సహాయాన్ని అందచేయాలనే తాపత్రయంతో "'బండారు వేణు మాధవ్ ప్రాజెక్ట్ అవుట్ రీచ్ " అనే పధకాన్ని ఈమధ్యే మొదలు పెట్టాము. ఇందులో పిల్ల లేదా పిల్లవాడిని తల్లిదండ్రులతో బాటు సంస్థకు పిలిపించి, పరీక్షించి, ఏ రకమైన సహాయం, శిక్షణ కావా

# SUBRAHMANYAM GANTI

## M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

***906 Oak Tree Road***
***Suite E***
***South Plainfield, NJ 07080***
(908) 822-1181

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

లో నిర్ణయించి, తల్లిదండ్రులకు ఆవిషయంలో శిక్షణ ఇచ్చి, కావలసిన శిక్షణ, బోధనలకు కావలసిన సాధనసామగ్రితో పంపడం జరుగుతుంది. ఈ సమయంలో కె.డి.బి. సంస్థ వారికి ఉచితంగా వసతి కల్పిస్తుంది. అటు తరవాత వారిని ఏడాది కి మూడు సార్లు వెళ్లి పర్యవేక్షణ చేసి, శిక్షణ విషయంలో తగిన మార్పులు, చేర్పులు చెయ్యడం జరుగుతుంది. దీనికి మన తెలుగు కళాసమితి సభ్యులు, చిరకాల మిత్రులు అయిన శ్రీ బండారు రాజారావు గారు సహాయం అందిస్తున్నారు.

మరొకటి "కె.డి.బి. ఛాలెంజ్" మీలో ఎవరైనా మీరుగా, మీ సొంత ఊళ్ళో ఇలాంటి స్కూలు పెట్టదలుచుకుంటే కె.డి.బి సంస్థ ద్వారా దానికి సంబంధించిన సాంకేతిక సహాయాన్ని అందించి, ఏర్పాట్లు చెయ్యడమే కాకుండా కొంత వరకు ధనసహాయం కూడా చెయ్యడం జరుగుతుంది. దీన్ని గురించి అప్పుడే ఒకరిద్దరు వాకబు చెయ్యడం జరిగింది.

ఇంకొకటి, ఎలకుర్రు పరిసర ప్రాంతాలలో హైస్కూలు పూర్తి చేసిన అమ్మాయిలకు-మెంటల్ రిటార్ డేషన్, స్పెషల్ ఎడ్యుకేషన్, స్పీచ్ థెరపీ, ఫిజియో థెరపిలలో డిప్లోమాకోర్స్ ఇచ్చే కాలేజి పెట్టడం. ఇది ఒక ఏడాది లోపునే జరుగుతుందని అనుకుంటున్నాము. పట్నాల్లో చదువుకుని పల్లెటూళ్ళకి వచ్చి ఉద్యోగాలు చేసే వాళ్ళు అతి తక్కువ ఉంటారు. ఇలాంటి కాలేజి పెట్టడం వల్ల ఆ ప్రాంతాలలో ఉన్న అమ్మాయిలకి చదువుకోవడానికి అవకాశం కల్పించడంతో బాటు మన సంస్థకు పనిచేసే ఉద్యోగులని కూడా మనమే తయారు చేసుకోవడం అవుతుంది.

నాలుగోది - "అపలేచియన్ ట్రెయిల్ ఛాలెంజ్" నేను పై (గత సంచికలో) కథలో చెప్పిన కొండఎక్కడం అన్న "analogy సామ్యం" నా మనసులో భావం మాత్రమే. కాని సాంబశివరావు (ఎవరో మీకు జ్ఞాపకం లేక పోతే... మా వారు, ఫౌండర్, ప్రెసిడెంట్, "కె.డి.బి. ఇన్/ కె.డి.బి. ట్రస్ట్ ) దాన్ని చేతల్లో పెట్టేరు. మానసిక ఇబ్బందులు ఉన్న పిల్లలని పెంచే తల్లి దండ్రులకి జీవితప్రయాణం ఒక క్లిష్టమైన పర్వతారోహణం లాంటిది. తమ ప్రయాణంలో ఎన్నో సార్లు.. మనసులో మెదిలే - ఒంటరితనం, తెలియని భయం, ఏం జరగబోతుందో అన్న దాని గురించి తెలియని ఆరాటం అన్నవి, అటు ఆ తల్లిదండ్రులకు, ఇటు ఒంటరిగా పర్వతాన్ని ఎక్కే వాళ్లకు "కామన్"గా ఉండే భావాలు, అనుభవాలు. తమ పిల్లలు జీవితం


Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

**New Patients Welcome!**

**We handle the health care needs of infants, children and adolescents.**

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances


For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote
FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

లో ఒక్కక్కొక్క మైలు రాయి చేరుకున్నప్పుడు (చాలా చిన్న మైలురాళ్ళే కావచ్చు) మనసుకు కలిగే తృప్తి, ఆహ్లాదం, ”హమ్మయ్య” అన్న ఒక్క ఎగశ్వాస అన్నవి, కష్టపడి కొండ ఎక్కి, శిఖరం చేరి, చుట్టూరా దృష్టి సారించి నప్పుడు కలిగే అనుభవానికి చాలా దగ్గిరగా ఉండటమే కాదు, నిజానికి అచ్చంగా అదే అనుభూతి. తన మనసులోని భావాలని, తన అనుభవాలని తక్కిన వాళ్ళతో పంచుకోవాలనే తాపత్రయంతోనూ, తద్వారా మరికొంతమంది మంచి మనసుగల వారిని, మాప్రయత్నంలో చేయూత ఇచ్చే సన్నిహితులుగా చేసుకోవాలనే ఆశతోనూ, కష్టసాధ్యమైన ఈ పనికి పూనుకున్నారు.

**“అపలేచియస్ ట్రెయిల్ “ అంటే క్లుప్తంగా ఇది ...**

“అపలేచియన్ “ పర్వత శ్రేణి ఉత్తర అమెరికాఖండంలో ఉంది. ఇది అమెరికా దేశంలో ఉన్న “జార్జియా”రాష్ట్రంలో మొదలై, నార్త్ ఈస్ట్‌లో ఉన్న “మెయిన్” అనే రాష్ట్రంలో ముగుస్తుంది. ఈ కొండల మీదుగా వెళ్ళే కాలిబాటని “అపలేచియన్ ట్రెయిల్” అంటారు. కాలిబాట అంటే సులువుగా నడిచే దారి మాత్రం కాదు. కొండల్లో అడవుల్లో వెళ్ళేదారి. దీన్ని ఇంతకు ముందు నడిచిన వాళ్ళు ఏర్పరచుకుంటూవెళ్ళేరు. నిడివి సుమారు 2200 మైళ్ళు. కొన్ని కొన్ని చోట్ల దీని ఎత్తు 6000 అడుగుల ఎత్తు దాకా వెడుతుంది. ఒక్కొక్క చోట మనుషులు కూడా జంతువులలాగ చేతులు, కాళ్ళు కూడా ఉపయోగించి ఎక్క వలసి వస్తుంది. వెళ్ళవలసిన దారిని గుర్తించడానికి కొంత ట్రెనింగ్, అలవాటు కావాలి. లేకపోతే దారితప్పి, మైళ్ళ కొద్ది తప్పుదారిని పడిపోయే ప్రమాదం ఉంది. కొన్ని దశాబ్దాలుగా చాలా మంది ఇదొక సాహస యాత్రగా భావించి చేస్తున్నారు. కొంత మంది ఒక గుంపుగా కలిసి వెళతారు. మరికొందరు ఒక్కరే వెళతారు. మొదటి దానికంటే రెండోది మరీ కష్టం. ఎందుకంటే తోవలో జంతుభయం కాని, దారి తప్పడం కాని, మరే ఇబ్బందులైనా ఒంటరిగా ఎదుర్కోవలసి వస్తుంది. అంతే కాదు మైళ్ళ తరబడి మరో మనిషి మాట లేకుండా నడవవలసి వస్తుంది. ఈ నడక పగటి పూటమాత్రమే నడుస్తారు. రాత్రి కాస్త చదునుగా ఉన్న నేల వెతుక్కుని ఒక గుడారాన్ని (టెంట్) వేసుకుని, తెచ్చుకున్న తిండిని తిని, మిగిలిన పదార్ధాలని చెట్టు కొమ్మలకిగాని, నిర్దేశించిన స్థలాలోగాని ఎత్తుగా కట్టి పడుక్కోవాలి. మనం తీసుకుని వెళ్ళిన ప్రతివస్తువు, తినేసిన తిండి,


ARE YOU OR YOUR FAMILY MEMBERS SUFFERING FROM SEIZURES OR FITS?
HAVE YOU BEEN DIAGNOSED WITH EPILEPSY?
I CAN HELP.

**GAUTAMI K. RAO, MD**

**MEDICAL DIRECTOR, COMPREHENSIVE EPILEPSY UNIT**
**ASSISTANT PROFESSOR OF EPILEPSY**
**BOARD CERTIFIED NEUROLOGY**
**JFK NEUROSCIENCES INSTITUTE**
**EDISON, NJ 08818**
**732-321-7010**

**APPOINTMENTS AVAILABLE IMMEDIATELY. CALL TODAY!**

We offer comprehensive epilepsy evaluations, at our LEVEL 4 epilepsy center, including state of the art neuroimaging, neuropsychological evaluations and epilepsy surgery.

HELP US TO HELP YOU CHANGE YOUR LIFE FOR THE BETTER
**LANGUAGES: TELEGU, HINDI, FRENCH, ENGLISH**

తాగిన నీళ్ళు తప్ప మనతో బాటు వెనక్కి రావలసిందే. అంటే ఎక్కడా మన చెత్త చెదారం గాని, మనకు బరువైయ్యాయని పట్టుకెళ్ళిన వస్తువులని గాని, ఉపయోగించేసిన వస్తువులని గాని పడెయ్యడానికి వీల్లేదు. తోవలో చాలా చోట్ల ఎలుగుబంట్లు,మూస్ లాంటి జంతువులు ఎక్కువగా తిరుగుతుంటాయి. పాము, పురుగు,పుట్రా లాంటివి ఉంటాయని వేరే చెప్పక్కర్లేదు అడవి కదా మరి. టెంట్, పక్క బట్టలు, తినడానికి తిండి; ఎక్కువ బరువు లేనివి తమతో బాటు తెచ్చుకోవాలి. 10 కిలోల అంటే 20 పౌన్ల కంటే ఎక్కువ బరువు మోయ్యలేరు. ఎందుచేతంటే బరువు ఎక్కువ అయితే ఈ కొండదారి వెంట నడవడం చాలా కష్టం అవుతుంది. ఒక జత బట్టలు అవికూడా చాలా తేలిగ్గా ఉండేవి పట్టుకెళ్ళాలి. అతి చిన్నస్టవ్, వండుకుందుకు, తినడానికి కలిపి ఒకే గిన్నె-కప్పు. రెండు లేదా మూడు రోజులకి కావలసిన పదార్థాలని తీసుకుని వెళ్ళాలి. అటుతరువాత నిర్దేశస్థలాలలో తోవనుంచి కొన్ని మైళ్ళు బయటికి వచ్చి, కావలసిన వస్తువులని కొని పట్టుకెళ్ళాలి. తగు మాత్రం వేగంతో నడవకపోతే ఈ నిర్దేశస్థలాలకు అనుకున్న ప్రకారం చేరుకోలేక, తినడానికి తిండి లేక ఇబ్బంది పడవలసి వస్తుంది. మంచినీళ్ళు కూడా చాలా పరిమితంగా పట్టుకెళ్ళి, తోవలో నిర్దేశస్థలాలలో కాలువల్లోనో, గుంటల్లోనో నింపుకొని శుభ్రం చేసుకు తాగాలి. జ్వరం, జలుబు లాంటివి వస్తే కావలసిన మందులు, దెబ్బ తగిలినప్పుడు కావలసిన వస్తువులు, పురుగో, పామో కరిస్తే తీసుకో వలసిన మందులు వగైరాలు అత్యవసరమైన వస్తువులు. మన సెల్ ఫోన్ లు చాలా చాలా చోట్ల పనిచెయ్యవు. ఈ నడక మంచి శారీరకధారుడ్యం, మానసికబలం కలవాళ్ళే చెయ్యగలరు. అందులో ఒక్కరూ చెయ్యడం మరింత ఛాలెంజ్ .

అదే సాంబశివరావు చేస్తున్న “అపలేచియన్ ట్రెయిల్ ఛాలెంజ్” దారిలో తారసపడే ప్రయాణికులు తోటి వారిపై చాల సానుభూతిని చూపిస్తారు, సహాయాన్ని చేస్తారు.

అలాగే మా కె.డి.బి. ప్రయాణంలో సానుభూతిని సహకారాన్ని చూపిన సహృదయులు ఉన్నారు. మానసిక ఇబ్బందులున్న చిన్నారులకి నీడ నిచ్చి, సేద తీర్చే మా సంస్థకు చిర కాలం నిలబడి, నిలదొక్కుకునే అవకాశం, సహాయము రెండు లభించాలని ఆశల శిఖరాల వైపు మా దీర్ఘ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాము.

సాంబశివరావు ఫుల్ టైం ఫార్మసిస్ట్గ “ గ్రేస్టోన్ హాస్పిటల్, మారిస్ ప్లైన్స్”లో పనిచేస్తునారు. నెలకు రెండు శని, ఆది వారాలు


# Simhadri M Gupta MD

**Board Certified in Neurology since 1998**

**Trained at Mt Sinai Hospital, NY city**
**Subspecialty Neuromuscular disease**

Office Locations

2 Lincoln Highway, Suite 302
Edison, NJ 08820

81 Veronica Avenue, suite 201
Somerset, NJ

Telephone: 732-548-1770; 732-548-1778 Fax 732 548-1772

Languages: English, Telugu, Gujarati, Hindi, Kannada and other translations

కూడా పనిచేస్తారు.  అందుచేత నెలకి రెండు శని, ఆదివారాలని, అప్పుడప్పుడు వచ్చే లాంగ్ వీకెండ్స్ ని "అపలేచియన్ ట్రైయిల్ ఛాలెంజ్" కి కేటాయిస్తారు.  మన ఈష్టు కోస్ట్‌లో చలి మూలంగా ఏప్రిల్ నుంచి అక్టోబర్ నెలల మధ్య మాత్రం నడుస్తారు. కిందటి ఏడాది మొదలు పెట్టి, ఇప్పటికి న్యూజెర్సీ, మేరి లాండ్ రాష్ట్రాలలో నడక పూర్తి చేశారు, న్యూయార్క్ రాష్ట్రంలో కొంతభాగం నడిచేరు. ఇంచుమించు 160 మైళ్ళు పూర్తి అయ్యా యి. ఇది అంత తొందరలో అయ్యే పని కాదు.  కొన్ని ఏళ్ళు పట్టొచ్చు.

ఈ ఏడాది (2014) ఏప్రిల్ లో మళ్ళీ మొదలు పెడతారు. దీని వివరాలు మా వెబ్-సైట్ లో (www.kdbvillage.org) పెడతాము. "*Face Book*" ద్వారా ఈ విషయాన్ని ఏప్రిల్ లో ప్రకటిస్తాము.  ఈ నడకలో సాంబశివరావు ఎక్కడ ఉన్నది ఆయన పెట్టుకునే "tracking device" ద్వారా వెబ్ సైట్ లో చూసి తెలుసుకోవచ్చు.  మీరు తెలుసుకున్న ఈ విషయాలని మీకు తెలిసిన మరో నలుగురితో పంచుకోండి.  ఏప్రిల్ నెలలో ఫేస్ బుక్కులో మమ్మల్ని చూడండి.  మీకు ప్రశ్నలు, సందేహాలు ఉంటే "rkasinadhuni@yahoo.com" కి ఈ మెయిలు పంపండి.

**"Never give up on anybody miracles happen every day."**

## ఉరి -కథ నచ్చిన కారణం

**డా. వైదేహీ శశిధర్**

కొంతమంది రచయితలని ఎంత విస్తృతంగా చదివినా వారి రచనా శైలిని,సిగ్నేచర్ స్టైల్ని పట్టుకున్నామనుకునే లోపు ఏదో ఒక వినూ త్న కోణంతో మనలను ఆశ్చర్యపరుస్తూ ఉంటా రు. విశ్వనాథ అటువంటి రచయితలలో ఒకరు. వేయిపడగలు, పురాణవైర గ్రంథ మాల, హాహా-హూహూ, విష్ణుశర్మ ఇంగ్లీషు చ దువు వంటి రచనలు చదివినతర్వాత సహజంగా విశ్వనాథ రచనా సరళి/శైలి తాలూకు రూపు గురించి ఒక అంచనా ఏర్పడుతుంది. అయితే 1950వ సంవత్సరంలో ఆనందవాణి పత్రికలో మొదటి సారిగా ప్రచురితమైన "ఉరి" అనే వారి చిన్న కథను చదివిన పుడు, ఆయనమీద పకడ్బందీగా ఏర్ప రుచుకున్న అభిప్రాయా లన్నీ అసంపూర్ణమైన అంచనాలుగా అని పిస్తాయి. రచయితలలో ఈ రకమైన వస్తువైవిధ్యత అంతకన్నా కూడా శైలీ/రూప వైవిధ్యత తో ఒక రచన కు మరొక రచనకు మధ్య ఇంతటి వినూత్నతతో పాఠకులని అబ్బుర పరచే లక్షణం అరుదు అనే చెప్పాలి.




"ఉరి" చాలా చిన్నకథ. ఎంత చిన్నదో అంత బలీయమైన కథ.చదువుతుంటే కళ్ళు చెమర్చి, గొంతు పెగలని అనుభవం కలిగించే ఇటువంటి కథలు అంత తరచుగా చూడం. ఈ కథంతా కథకుడు, ప్రధానపాత్ర అయిన ఒక ముద్దాయి స్వరంలో సాగుతుంది. ప్రధానపాత్ర స్వగతంగా కథ నడుపుతున్నప్పుడు, చాలాసార్లు రచయిత గొంతు,పాత్ర గొంతును డామినేట్ చేయడం చూస్తూఉంటాం. ఈ కథలో మనకు కేవలం ప్రధానపాత్ర మాత్రమే కనబడుతుంది, కానీ విశ్వనాధ ఎక్కడా కనబడరు.ఈ ప్రధానపాత్ర భయంకరమైన దారిద్ర్య పీడితుడు. దుర్భరదారిద్ర్యం నుంచి తన తల్లినీ, భార్యాబిడ్డల్ని కాపాడుకోలేని నిస్సహాయుడు. ఒక గుంపుకు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణలో తన ప్రమేయం లేకుండానే చిక్కుకుని అన్యాయంగా హత్యానేరం మోపబడి, ఉరిశిక్ష వేయబడినవాడు. ఉరిశిక్ష అమలుకు ముందు అతనిని మాట్లాడమని అనుమతి ఇచ్చినపుడు అతని స్వరంలో నిర్లిప్తంగా చెప్పిన కథ, ఈ కథ. కథకుడు నిర్లిప్తంగా చెప్పినా పాఠకుడు చదివిన ప్రతిసారీ చలించకుండా ఉండటం సాధ్యం కాదు. ముఖ్యంగా "నేను *ఉద్యోగం చేయలేదు. కూలీనాలీ కుదరలేదు. మోసం చేయలేను. ఎక్కడో నాల్గు రాళ్ళు సంపాదిస్తే దాంతో బియ్యం కొనుక్కుందామంటే బియ్యం దొరకలేదు. అదివరకు నాలుగురోజులు ఇంటిల్లిపాదీ పస్తున్నాం. నేను, నా భార్య ఎలాగో అల్లాగ తమాయించుకున్నాం. పిల్లలు బక్కనరాలై కూర్చున్న చోటునుంచి లేవలేక, యేడ్చే శక్తి కూడా లేక బ్రతికి ఉన్న శవాలల్లే పడి ఉంటే చూడటం యెలాగా?"* అన్న లైన్ల దగ్గరికి వచ్చేసరికి ప్రతిసారీ కళ్ళు నీళ్ళతో నిండి, కంఠం దుఃఖంతో పూడుకుపోతుంది. గొప్పసాహిత్యం జీవితాన్ని, సమాజాన్ని ప్రతిబింబించాలని అందరూ అంటారు. ఇంత నిజాయితీగా, ఎటువంటి ఆరోపిత/ఆపాదిత భావాలు లేకుండా జీవితాన్ని ప్రతిబింబించిన కథలు వేళ్ళమీద లెక్క పెట్టవచ్చు .

ఈ కథ నాకు నచ్చటానికి ప్రధాన కారణం, ఈ కథ కేవలం ఒక సహజమైన, ఆర్ద్రమైన మానవీయ స్పందనలోంచి మాత్రమే రావటం. ఎక్కడా సందేశాలను ఇవ్వటం కానీ, ఇవ్వాలన్న తపన కానీ లేదు. సాహిత్యవస్తువుతో తాదాత్మ్యత,సానుభూతి లేకుండా ఇటువంటి కథలు రావు. నిజానికి సమాజంలో ఉన్న దుర్భరదారిద్ర్యాన్ని చూసి ఎంతగానో విశ్వనాధ చలించకపోతే ఇటువంటి కథ రాయలేరు. ఈ కథ ఎత్తుగడే విశ్వనాధ సొత్తయిన సునిశితతర్కంతో మొదలవుతుంది. ఉరిశిక్ష వేసేముందు మాట్లాడమంటే అర్థం ఉంది, శిక్ష వేసాక చెప్పినా, చెప్పుకోకపోయినా ఒకటే అంటూనే "*మనుష్యుడై జన్మ ఎత్తిన తర్వాత మాట్లాడటంలో కొంత లౌకికమైన సంతోషం ఉంటుంది. అది మాయాపిహితులైన మానవులకు సహజ లక్షణం.*" అంటారు. ఈ వాక్యం చాలా చక్కటి అబ్జర్వేషన్. మన అందరి అనుభవమే. అయి నా ఇలా సిద్ధాంతీకరించకపోతే ప్రత్యక్షంగా మనదృష్టిలోకి రాని విషయం కూడా. అలాగే మరో చోట ఆయన తర్కం చూడండి, "*చంపడంలో ఇన్ని భేదాలేమిటి? రాయి తగిలితే చచ్చి తుపాకి గుండు తగిలితే బ్రతుకుతాడా? తుపాకి గుండు తగిలిచస్తే శిక్ష లేదూ! రాయి తగిలి చస్తే శిక్షా?*" ఈ కథలోని భాషలో కానీ,భావంలో కానీ విశ్వనాధ చూపిన సరళత మనల్ని ఆశ్చర్య పరస్తుంది. నిజానికి ఈ పాత్ర స్వభావానికి ఇటువంటి సరళమైన భాష ఔచిత్యాన్నిస్తుంది. రచయిత ఎంత పండితుడైనా భాషని పాత్రోచితంగా వాడుకోటంలోనే అతని ప్రతిభ తెలుస్తుంది. ఎవరికీ పనికి రాకుండా విరిగిపడున్న కర్రపుల్లల్ని వంటచెరకుకోసం ఏరుకుంటున్న ప్రధానపాత్రని ఒకాయన కర్రతో కొట్టే సంఘటనలో భయంకర మైన దారిద్ర్యంతో పాటు, ప్రపంచంలో నిష్కారణంగా కరడుకట్టిన నిర్దయను చూస్తాం. ఈ కథలో ప్రతివాక్యమూ మనల్ని కదిలించి వెంటాడు తుందంటే అతిశయోక్తి లేదు. అన్నిటికన్నా ఈ కథ ముగింపు వాక్యాలు మనల్ని నిర్ఘాంతులని చేస్తాయి. వేదనతో నింపుతాయి . "*నాకు ఇంత ఉపకారం చేసిన మీరు వెయ్యేళ్ళు బ్రతకండి. బ్రతుకంతా తిండి లేక చచ్చిన నాకు రెండు నెలలు సుఖంగా తిండి పెట్టారు. మీ కడుపులు చల్లగా ఉండాలి.కానీ నా ఇంటిది, పిల్లలు ఏమైనారో తెలియ లేదు.నాకు ఒక్కటే చింతగా ఉంది. నా పిల్లలు కొంచెం పెద్దవాళ్ళు అయితే, ఎల్లాగో అల్లాగ పెద్దవాళ్ళు అయితే చివరి రోజుల్లో వాళ్లకు కూడా నాకు పట్టిన యోగం పడుతుందాలని . అదంతా మీ దయ. వాళ్ళని వెదికించి ఈ ఉపకారం చేయిస్తే మీ కడుపున పుట్టాను*". ఇందులో వ్యంగ్యం ఏ మాత్రం లేదు. తనవారిని కూడా వెదికించి ఖైదులో ఉంచమని ప్రాదేయపడటం లో తన భార్యాబిడ్డలకి కనీసావసరమైన పూటభోజనం సమకూర్చాలన్న తపన, ఆరాటం, సమకూర్చలేని తన అశక్తత, ఉరిశిక్ష వేసినా అన్నం పెట్టిన అధికారుల

పట్ల అమాయకమైన కృతజ్ఞత మాత్రమే ఉన్నాయి. ఎన్ని సంవత్సరాలు ఒక కుటుంబం మొత్తం పస్తులతో గడపకపోతే జైలుజీవితమే మెరుగనిపిస్తుంది? ఆ దుర్భర పరిస్థితిని ఎటువంటి మెలోడ్రామా లేకుండా విశ్వనాధ చిత్రించిన తీరు మనల్ని బలీయంగా వెంటాడుతుంది.

ఈ కథ నిస్సందేహంగా నేను చదివిన గొప్ప కథలలో ఒకటి. ఈ కథ చదివినప్పుడు నాకు నాఅభిమాన కవి తిలక్ 'ఆర్తగీతం' గుర్తుకు వచ్చింది.

*"నేడు నేను కన్నీరుగా కరిగిన గీతికను*
*సిగ్గుతో రెండుగా చీలిన వెదురు బొంగును*
*మంటలో అంతరాంతర దగ్ధమైన బూడిదను .."*

పాఠకులుకూడా ఈ కథ చదివాక అలానే ఆర్ద్రమవుతారనే నా నమ్మకం. (కొన్ని నెలలక్రితం యధాలాపంగా మా నాన్నగారితో మాట్లాడుతుంటే ఈ కథ ప్రసక్తి రావటం,నేను ఈకథ చదవలేదనటం, ఆవిషయంతెలిసి మానాన్నగారికి సన్నిహిత మిత్రులు, స్నేహశీలి, విశ్వనాధ కళా పీఠవ్యవస్థాపకులు, స్వయంగాకవి, రచయిత, అనువాదకులు అయిన శ్రీ వెలిచాల కొండలరావు గారు ఈ కథ పిడిఎఫ్ నాకు పంపడం జరిగాయి. వారికి నా కృతజ్ఞతలు. **గమనిక: ఈ కథ తెలుగు జ్యోతి ఆన్-లైన్ ఎడిషన్లో అనుబంధంగా చేర్చబడినది.**)

### కొత్త చదువులు

రాధ కాశీనాధుని

పలకెందుకమ్మా..
మీ పాపకు ఎలుక నివ్వండి
క్లిక్కులతో –
క్విక్కుగా కదిలిపోతుంది
అ ఆలు ఎందుకూ?..
మన బిడ్డలకు దండగ
అలు పెరుగ నీయనీ...
ఆపు(apps)లే ఉండగ
గూగుల్ని మించిన
గీర్వాణి లేదనుచు
గూ గూ లు చెప్పండి గట్టిగా మీరు
టైపు రైటింగు పాత ట్రెండండి బాబు
టచ్ స్క్రీనుల టాబు లెట్టు.. నే ..
ఇవ్వండి మీరు
నాచేతి మాత్ర వైకుంఠ యాత్ర అని
మేఘాలనే పట్టి, గగనవీధినే... విహరించి
జాలాలనే (ఇంద్ర)జాలాలనే
చూసేరు, మరి చూపేరు మనకు
విద్యార్థులు వారు కారండి బాబులూ
వేయి చేతుల కార్తవీర్యార్జునులు

### అమ్మాయి అలక

మనోహర భోగా

కురిసి కురిసీ
మాయమాయే జల్లులా ....
తెల్లవారి పూసే పూవులా ....
జలతారు తారలా ....
పెదాల మాటున దాగిన మాట లా
మధుర స్వరంలో చిందిన తేనెలా
పొద్దుగూకి వచ్చే వెన్నెలలా....
కురిసి కురిసీ
మాయమాయే జల్లులా ....
తెల్లవారి పూసే పూవులా ....
జలతారు తారలా ....
అడగలేని ఏదో ఏదో అలజడి
మరి మరి ఆవిరయి పోయే!!

### వసంతం

జయ రాయపూడి

తెల్లవారు ఝామున ఎర్రని మబ్బులతో
చిలకల ముచ్చట్లతో పకుల రావాలతో
చిటపట చినుకులతో చక్కటి హరివిల్లులతో
వచ్చింది వచ్చింది వసంతం !!!
లేత పచ్చ ఆకులు ,పచ్చగడ్డి తివాచీలు
వచ్చీరాని చిగురులు , రంగు రంగు పూవులు
ఝుమ్మనే తుమ్మెద నాదాలు ,తేలే సీతాకోక చిలుకల తో
జగాన వెలుతురూమనసున ఆనందం నింపుతూ
వచ్చింది వచ్చింది వసంతం !!!
చలిని నెట్టేసి కలిసి మెలిసిఉత్సాహంతో
కొత్త వత్సరంప్రారంభించి ఆనందపు తీరాలకు పయనిద్దాం
వసంతం లో శ్రీ సీతారామ కల్యాణం
అందరికీ శుభకరం
తిలకించిన మంగళ కరం కలుగును
ఏంతో సౌభాగ్యం, !!
ఈ జయ నామ
సంవత్సరాన పంచుకుందాం
జయం, విజయం,ఆ దేవుని అభయం

# Bayshore Ophthalmology, LLC



Dr. Surekha Collur

NJ Top Docs

**SUREKHA COLLUR, MD, FRCS**

Board Certified Ophthalmologist
Fellowship Trained in Glaucoma

**CATARACT • GLAUCOMA**
**EYELIDS • PRK**
**MULTIFOCAL LENS IMPLANTS**
**Femtosecond Laser Assisted Cataract Surgery**



Dr. Prapti Shah, OD
OD 270A00649200
OM 270M00115300

**Visit Our Onsite Optical Shop**

CARE CREDIT
Evening Hours and Saturdays

Follow us On Facebook

YOU CAN MAKE APPOINTMENTS VIA OUR WEBSITE
www.bayshoreophthalmology.com

**719 North Beers Street • Holmdel**
**(732) 264-6464**


# THE BEST OF BHIMAS' FLAVORS NOW IN EVERY HOME.






**Bring home the traditional flavour of Bhimas**
Bhimas' has never failed to tickle the palate of its patrons with its distinct sambar, rasam, idli chilli and dhal powders. Legend has it that a trip to the temple town of Tirupati isn't complete until a meal at Bhimas Hotel is done with. Let these legendary flavours be a part of your home menu. Bhimas and none other.

THIRUPATHI BHIMAS

**Tirupathi Bhimas Spice & Foods Pvt. Ltd, India**
**For Trade Inquiries, please contact:**
**East Coast: Sourish International Foods LLC** (An ASTA Member)
**Contact: Geethanjali Devi | Tel: 201.820.4198**
**E-mail: githa_d@yahoo.com**








“మీ ఆయన్ని చూస్తేనీకెందుకే ఎంత భయం?” వెంకమ్మ , పుల్లమ్మని అడిగింది. “మా ఆయన పేరు హరిచ్చంద్రావే బాబూ! నన్నెవరికైనా పేకాటలో తాకట్టు పెట్టేసి, అమ్మేస్తాడేమోనని” – పుల్లమ్మ చెప్పింది. -- (అంతర్జాలం నుంచి)


CITIAIR TRAVEL
888.248.4697
Lowest Airfare Challenge
CITIAIR
Cheap Airfares to India
All Airlines
British Airways,Qatar, Etihad, Emirates, Air India, Gulf, Luftansa, and more

## తెలుగు ఉన్మాదం

డా . వై. వి. రమణ (గుంటూరు)

**"ఉన్మాదం రోగుల కోసం మానసిక వైద్యుల అవగాహన సదస్సు."**

ఆంధ్రజ్యోతి జిల్లా ఎడిషన్లో ఈ వార్త చదవంగానే కంగారుపడ్డాను. సైకియాట్రీ వైద్యంలో 'ఉన్మాదం' అనే జబ్బు ఉన్నట్లు నాకు తెలీదు. కొద్దిసేపటి తరవాత నాకర్ధమైందేమనగా **స్కిజోఫ్రీనియా** అనబడే ఓ మానసిక రోగానికి తెలుగు అనువాదం 'ఉన్మాదం' అని. మనసు దిగులుగా అయిపోయింది. నాకెందుకో 'ఉన్మాదం' అంటే ఉగ్రవాదం టైపులో ఏదో తిట్టులాగా అనిపించింది. తలపెట్టిందేమో **స్కిజోఫ్రీనియా** రోగం పట్ల అవగాహన కార్య క్రమం. వచ్చినవారిని ఉన్మాదులు అంటే.. పిలిచి మరీ అవమానిం చినట్లవుతుందేమో? ఉన్మాదం అనే అనువాదపదం తెలుగు ని ఘంటువు ప్రకారం కరెక్టే ఆవ్వచ్చు. కానీ వినడానికి ఏ మాత్రం బాలేదు. మన భాషాభిమానులు రోగాల పేర్ల విషయంలో కొంత నిబద్ధత పాటించాల్సిన అవసరం ఉంది. స్కిజోఫ్రీనియా అనేది జర్మన్ భాషా పదం. ఇంగ్లీషువాడు దాన్ని స్కిజోఫ్రీనియాగానే ఉంచేశాడు గానీ తన భాషలోకి అనువదింపపూనుకోలేదు. ప్రపంచ వ్యాప్తంగా రోగాలకి ఒకటే పేరు ఉంటే మంచిది. అందువల్ల ఎవరికీ నష్టం కూడాలేదు. 'అతిసారం' అంటే కలరా అన్నసంగతి నాకు మొన్నటిదాకా తెలీదు. హైపర్–టెన్షన్ ని ఆంగ్లంలో బ్లడ్ ప్రెషర్ (BP) అంటారు. బిపి అంటే చదువుకోనివారిక్కూడా అర్ధమౌతుం ది. కానీ తెలుగులో రక్తపోటు (ఏదో కత్తిపోటులా అనిపిస్తుంది కదూ) అంటూ భయాందోళనకి గురిచేస్తారు. డయాబేట్స్ అంటే తెలుగులో మధుమేహం (నాకు మధుబాల గుర్తొస్తుంది) అంటారు. టైఫాయిడ్ అంటే విషజ్వరమట! తెలుగు భాషాభిమానం అంటే విషయాన్ని క్లిష్టం చేసుకోవటం కాకూడదు. ***ప్రజల్లో ప్రాచుర్యం పొం దిన పదాల్ని (అది ఏ భాషైనా పరవాలేదు) అలా వదిలేస్తేనే ఉత్తమం.*** ఇంటర్నెట్ అనే పదాన్ని అంతర్జాలం (మార్జాలం గుర్తొ స్తుంది) అంటూ ఏదో మాయాజాలం చెయ్యనేల! ఇలా అంటే మన ప్రొఫెషనల్ భాషాభిమానులు ఒప్పుకోరు. వారికి కృతకమైన తెలు గు అనువాదపదాలంటేనే ఇష్టం. అపరిచితుడు సినిమా గుర్తుంది కదూ! కొందరు భాషాభిమానులు స్టేజి ఎక్కేదాకా వాడుక భాష (తెలుగు + ఇంగ్లీషు పదాలు కలగలిపి) లో మాట్లాడతారు. మైక్ ముందుకొచ్చి స్వచ్ఛమైన తెలుగు మాట్లాడటం మొద లెడతారు. రిమో రాముగా మారినట్లు. ఇంకొందరు మైక్ ముందు చక్కటి తెలుగులో మాట్లాడి.. స్టేజ్ దిగంగాన్లే 'సంస్కృతం' మొద లెడతారు. రాము అపరిచితుడుగా మారినట్లు. నాకెందుకో మొద ట్నుండి మాతృభాషపై (చాలామందికి ఉన్నట్లు) తీవ్రమైన మమ కారం లేదు. అందువల్లనేనేమో 'తెలుగు భాషని పసిబిడ్డలా సాకు దాం' అనే నినాదం నాకు అర్ధం కాదు! ఈ రోజుల్లో ఇంట్లో మాతృ మూర్తులకే దిక్కులేదు. ఇక మాతృభాషకి అంత పవిత్రత దేనికో! నేను ఆంధ్రాలో పుట్టాను కావున తెలుగులో బ్లాగు రాసుకుం టున్నాను. కేరళలో పుట్టినట్లైతే నా బ్లాగుని మలయాళం భాషలో రాసుకునేవాణ్ని. నా భాష తెలుగు కావటం కేవలం ఒక యాక్సి డెంట్ మాత్రమే. దానికి లేని పవిత్రత అంటగట్టడం అనవసరం. కుక్కలక్కూడా కుక్కభాష ఉంటుంది కదా!

ఒకప్పుడు తెలుగు భాష అంతపుర కన్య. గురజాడ, గిడుగు ఆ కన్యని గుమ్మంలోకి తీసుకొచ్చారు. శ్రీపాద, శ్రీశ్రీ రోడ్డు మీదకి తెచ్చారు. రావిశాస్త్రి అలగాజనంలోకి తీసుకెళ్ళాడు. మా.గోఖలే, కేశవరెడ్డి సమాజపు అట్టడుగు లోతులు చూపిస్తే, నామిని పల్లెజనుల బూతుభాష కూడా నేర్పించాడు. ప్రతిసారీ (భాషా) శంకరశాస్త్రి 'శారదా!' అంటూ గావుకేక పెడుతూనే ఉన్నాడు. అయినా లాభం లేకపోతుంది.

మనం సాధ్యమైనంతవరకు ఈ ధూమశకట యంత్రాలకీ, అంతర్జాలలకీ దూరంగా జరిగితే మంచిదని నా అభిప్రాయం. భాష అనేది ఎవణ్నో ఉద్ధరించడానిక్కాదు. మన ఆలోచనల్ని చెప్పుకోడానికి, రాసుకోడానికి మాత్రమే. అంతకుమించి ఏ భాషక్కూడా ప్రయోజనం లేదు. రేప్పొద్దున భాషలన్నీ అంతరించిపోయి సైగలు చేసుకుంటూ బ్రతికే రోజులొస్తే మనం కూడా ఇంచక్కా సైగలు చేసుకుంటూనే బ్రతికేద్దాం. నాకైతే అది కూడా హాయిగానే ఉంటుంది.

**అంకితం:**

తెలుగుభాషలో అనువాద పదాలు అంటూ కంకర్రాళ్ళ భాషని మన పై రుద్దడానికి ప్రయత్నించే విజ్ఞులకి.

# ఉరి

*'ఆనందవాణి' - వారపత్రిక - 17-12-1950 సంచిక*

నాకు మీరు ఉరిశిక్షవేశారు. నన్ను చెప్పుకునేది చెప్పుకోమన్నారు. శిక్ష వేయక ముందు చెప్పుకోమంటే అర్థం ఉండేది. ఇప్పుడు చెప్పుకొన్నా ఒకటే. చెప్పుకొనకపోయినా ఒకటే. కాని మీరిప్పుడు చెప్పుకోమనటంలో ఒక విశేషం ఉంది. ఎట్లాగూ చస్తున్నాడుకదా, చచ్చింతర్వాత మాట్లాడేదిలేదు పెట్టేదిలేదు, ఆ మాట్లాడేది కాస్తా యిప్పుడే మాట్లాడమని. మనుష్యుడై జన్మ యెత్తిన తర్వాత మాట్లాడటంలో కొంత లౌకికమైన సంతోషం ఉంటుంది. అది మాయాపి హితులైన మానవులకు సహజలక్షణం. మీకు నా శరీరంమీద ప్రేమలేదు. నా ఆత్మమీద ప్రేమ. నా ఆత్మ మీ ఆత్మలు అందరివి ఒకటేగనుక, అయినా కాకపోయినా మీరనుకొంటున్నారు గనుక యిది ఒక మామూలు.

ఇప్పుడు నేను మాట్లాడకపోతే నష్టంలేదు. మాట్లాడితే వచ్చే లాభంలేదు. కాని నేను మాట్లాడితే లాభం ఉంటుందని కొందరనుకొంటారు. వాళ్ళ ఉద్దేశంలో మాట్లాడవలసిందే. ఏమైనా సరే మాట్లాడవలసిందే. బ్రతికియున్నంత వరకు ప్రయత్నం చేయవలసిందే. బ్రతికిఉన్నంత మందీ ప్రయత్నం చేయవలసిందే. వాళ్ళు మీ కన్న మాయాపిహితులు.

నేను మనిషిని చంపానని మీరు నాకు ఉరిశిక్ష వేశారు. ఆ చంపానన్నది నాకు తెలియదు. మీకూ తెలియదు. చంపానని సాక్ష్యం యిచ్చినవాళ్ళకీ తెలియదు. నాకు తల్లీ పెళ్ళాం బిడ్డలు ఉన్నారు. వాళ్ళను పోషించలేక నేను చాలా బాధపడ్డా. వాళ్ళకు తిండిలేదు. నాకూ తిండిలేదు. మీ దయవల్లరెండు నెలలనుండి ఖైదులో కూర్చొని అన్నంమాత్రం తిన్నాను. ఈ రెండు నెలలు వాళ్ళేమైనారో నాకు తెలియదు. ఈ పాటికి వాళ్ళూ చచ్చేఉంటారు. వాళ్ళకన్న నేనే అదృష్టవంతుణ్ణి. వాళ్ళు చావకముందు మాడిమాడి చచ్చిఉంటారు. నేను చచ్చేముందు ఏదో యింత అన్నం తినే చస్తున్నా.

నేను ఉద్యోగం చేయలేదు. కూలీనాలీ కుదుర లేదు. మోసం చేయలేను. ఎక్కడో నాల్గురాళ్ళు సంపాదిస్తే దాంతో బియ్యం కొనుక్కుందామంటే బియ్యం దొరకలేదు. అదివరకు నాల్గురోజులు ఇంటిల్లిపాతికా పస్తున్నాం. నేను, నా భార్య ఎల్లాగో అల్లాగా తమాయించుకొన్నాం. పిల్లలు బక్క నరాలై కూర్చున్నచోటునుంచి లేవలేక యేడ్చేశక్తి గూడా లేక బ్రతికిఉన్న శవాలల్లే పడి ఉంటే చూడటం యెలాగా?

బియ్యం అమ్మే దుకాణం పెద్దపులల్లే ఇరవై గజాలతోక పెంచుకొని - ఆ తోకచివ్వర నేను. నాలుగురోజులు ఈ తోకచివరితనం పొందలేక పొందలేక విసిగి చివరికి యింటికివచ్చాను. ఒక ముసలిది నామీద దయపుట్టి తనకువచ్చిన బియ్యంలో సగం నాకు రెట్టింపు ధరకు అమ్మింది. ఆ బియ్యం తీసికొనివచ్చి వండి పిల్లలకు పెడ్దామంటే అవి గొడ్లు తినాలిగాని మనుష్యులు తినరు. నాలుగుపోట్లు వేసి చెరిగితేనేగాని వండటానికి పనికిరావు. దంచాలి అంటే నాలుగురోజులు తిండిలేని మా యింటిదానికి ఓపికలేదు, నాకూ లేదు. అయినా పిల్లల స్థితి చూడలేక మా యింటిది ఆ బియ్యం చిరిగిన చీరకొంగున కట్టుకొని పది కొంపలు తిరిగింది. ఒకళ్ళు విసిరికొట్టారు, మరి ఒకళ్ళు - వాళ్ళయింట్లో నోమట - అట్లకోసం పిండి దంచుకొంటున్నారు. అన్ని యిళ్ళు ఇట్లాగే అయినవి. చివరకా బియ్యమే ప్రొయ్యిరాళ్ళమీద పెట్టింది మా యింటిది. ప్రొయ్యిక్రింద మంటలేదు. ఒకాయన దొడ్డిచుట్టూ కంచె వేశాడు. ఆ కంచె గాడిదలూ, కుక్కలూ, పందులూ విరగతొక్కినవి. కంచెపుల్లలు ఇటు అటూ పడి ఉన్నవి. అవి యెవరికీ పనికిరావు. అవి నేను ఏరితెస్తూంటే ఆ ఒకాయన "ఎవడి అమ్మామొగుడి సొమ్మను కొన్నావు" అనివచ్చి నన్ను కఱ్ఱతో విరగగొట్టాడు.

ఇంటికివచ్చాను. ఇల్లంటే నవ్వు వస్తోంది. ఎవళ్ళదో పడిపోయిన గోడ ఉంటే - ఆ స్థలంలో యెవళ్ళూ కాపరానికిలేరు - ఆ గోడక్రింద ఉంటున్నాం. అదే యిల్లు, పైన పుల్లాపుడకాపెట్టి తలలు మాత్రం దానిక్రింద పెట్టి నిద్రపోయేటట్లుగా మా యింటిది ఆధారంచేసింది. నేను వెళ్ళేటప్పటికి ఆ ఆధారంతీసి దానితో మంటవేస్తోంది. ఈ ఆధారం ఎక్కువా? పిల్లల కడుపుమంట ఎక్కువా?

మరునాడు మా పిల్లలస్థితిచూడగా కడుపులో నొప్పితో మెలితిరిగిపోయినారు. నాలుగు వాము పరకలు తెద్దామంటే చేతిలో ఉన్న నాలుగణాలు నిన్నటిముసలమ్మే కాజేసింది. మళ్ళీ తర్వాత నాలుగురోజులవరకు బియ్యం లేవు. పిల్లల కడుపునొప్పులూ తగ్గలేదు. మా యింటిది లేవనే లేకపోయింది. నే నట్టాగే తిరుగుతున్నాను.

ఆ రోజున మధ్యాహ్నం జనం గుంపులుగా వెళ్ళుతున్నారు. నేను వాళ్ళెక్కడికి వెళుతున్నారని అడిగాను. అందరికీ బియ్యం ఇస్తారట అని చెప్పారు. నేను వాళ్ళవెంట వెళ్ళాను. వాళ్లు వందా రెండువందలమంది ఉన్నారు. జనం ఒకచోటికి వెళ్ళారు. జనం కేకలూ బొబ్బలూ నానా హంగామాగా ఉంది. ఒక యింటిదగ్గర ఆగారు. ముందర యేమిజరుగుతోందీ నాకు తెలియదు. నేను వెనక ఉన్నాను. బియ్యంకోసం త్రొక్కిళ్ళాడుతున్నా రనుకొన్నాను. చుట్టుప్రక్కల యిళ్ళవాళ్ళందరూ కొందరు తలుపులు వేసికొన్న వాళ్ళూ కొందరు తొంగిచూచేవాళ్ళూగా కన్పించారు.

కొంతసేపటికి రక్షకభటులు వచ్చారు. నేననుకొన్నాగదా "అమ్మయ్యా! వీళ్ళువచ్చారు గదా! అందరికీ సరిగ్గా పంచిపెట్టిస్తారు" అని. క్రమక్రమంగా నాకుతెలిసింది. ఈ గుంపుకీ ఆ రక్షకభటులికీ దెబ్బలాట జరుగుతోందని.

ఇంతలో రక్షకభటులు తుపాకులు కాల్చారు. ఈ గుంపులోంచి రక్షకభటులమీద రాళ్ళు విసరు తున్నారు.

వ్యవహారం యెప్పుడైతే ముదిరిందో నా కెందుకురాబాబూ ఇది పోదామనుకొన్నాను. కాని పోవటమెట్లా? అదివరకు నెల్లాళ్ళమట్టి తిండే లేదు. వారానికొకసారి యేదో తినీతిననట్టు తిన్నా నావంట్లో ఓపికలేదు. మనిషిని మరీ అర్భనా కారిని కాదుగనుక మనుష్యాకృతిలో లోపంలేదు.

రక్షకభటులలో కొందరికి దెబ్బలు తగిలినవి. ఒకడికి రాయి నెమరకణతను తగిలిచచ్చాడు. ఆ రాయి ఆ చుట్టుప్రక్కలవాడెవడు విసిరాడో నాకు తెలియదు.

పైగా చంపడంలో యిన్ని భేదాలేమిటి? రాయితగిలితే చచ్చి, తుపాకిగుండు తగిలితే బ్రతుకుతాడా? తుపాకిగుండు తగిలిచస్తే శిక్ష లేదూ! రాయితగిలి చస్తే శిక్షా?

ఆ కళ్ళులేని దేవుడు - ఆ రాయి నేనే విసిరానన్నాడు. రాయి విసరటం మాటా అట్లా ఉంచండి. నేను చేయి యెత్తగలిగితే చాలు! ఆ స్థితిలో ఉన్నాను. రక్షకభటులు తరిమారు. అందరూ పారిపోతున్నారు. నేనూ పారిపోతున్నాను. పరిగెత్తేందుకు నాకుఓపికయేది? వెనకనుంచి నా నెత్తిమీద పెద్దదెబ్బపడ్డట్టుగా మాత్రమే నాకు తెలుసు.

ఒకరాత్రివేళ నాకు మెలకువ వచ్చింది. గాఢాంధకారంలో కూర్చొనిఉన్నా. మరునాటి ప్రొద్దుటికి తెలిసింది నాకు అది ఖైదని.

ఒకటిరెండు పూటలైన తర్వాత నా కన్నం పెట్టారు. అన్నంచూస్తే నా ప్రాణాలు లేచి వచ్చినవి. వెంటనే పిల్లలు జ్ఞాపకం వచ్చారు. వాళ్ళకుపెడదామని అన్నం అట్టే పెట్టాను. మరునాటికి తెలిసింది. యింక వాళ్ళు నా దగ్గరకు రారని.

వాళ్ళేమైనారో?! ఏమైనారో యెవడికి కావాలి?

పూటపూటా అన్నంతినటం నాకూ అలవాటైంది.

నాపని రాజభోగంగా ఉంది. రెండుపూటలా తిండి. ఎక్కడికైనా తీసికొనివెళ్ళితే మోటారు కారులో తీసికొని వెళ్ళారు. పెద్దకోర్టులో కూడా నా కోసం ఒక ప్రత్యేక స్థానం. చివరిరోజుల్లో నాకు దశయెత్తుకొంది. ఆ పాడుదేవుడు ఈ మాత్రంగా ఆ వెనుక కూడా సాగిస్తే యెంతబాగుండేది?

ఇంతకన్న యేమిచెప్పను? నాకు ఇంత ఉపకారం చేసిన మీరు వెయ్యేళ్ళు బ్రతకండి.

బ్రతుకంతా తిండిలేక చచ్చిన నాకు రెండునెలలు సుఖంగా తిండిపెట్టారు. మీ కడుపులు చల్లగా ఉండాలి.

కాని నా యింటిదీ, పిల్లలూ ఏమైనారో తెలియ లేదు. నాకు ఒక్కటే చింతగా ఉంది. నా పిల్లలు కొంచెం పెద్దవాళ్ళు అయితే - ఎల్లాగో అల్లాగా పెద్దవాళ్ళు అయితే - చివరి రోజుల్లో వాళ్ళకు గూడా నాకుపట్టిన యోగం పడుతుందా అని.

అదంతా మీదయ. వాళ్ళని వెదికించి యీ ఉపకారం చేయిస్తే మీ కడుపున పుట్టాను.


ASLC
ALL STATE LENDERS CORP
LICENSED CORRESPONDENT MORTGAGE LENDER - FL, NJ DOBI
$0* CLOSING
COST REFINANCE
*For qualified borrowers only.
ALL STATE LENDERS CORP.
LICENSED CORRESPONDENT MORTGAGE LENDER - FL, NJ DOBI
2088 US Hwy 130,
Monmouth Jct., NJ 08852
Ph.: 732-951-0333 Fax. 732-951-0311
www.MeriMortgage.com

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o Vamsi Koppuravuri**
**1 Newburgh Drive, Edison, NJ - 08820**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

*******************************************************************************************


# *Shanthi Travel, Inc.*

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

SATYAM SRIKONDA, PRESIDENT

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.

Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time